వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సీమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit : www.visakhasamacharam.com

విశాఖ సీమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 113 విశాఖపట్నం, 10 ఫిబ్రవరి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

ఏడుగురు మృతి

ఒక్కక్కరికీ 25 లక్షలు ఎక్స్ గ్రేషియా

కాకినాడ, (విశాఖ సమాచారమ్): పెద్దాపురం మం డలం, జి.రాగంపేటలోని అంబ టి సుబ్బున్న అయిల్ ఫాక్టరీలో గురువారం ఉదయం జరిగిన దుర్ఘటనలో మరణించిన 7గురు కార్మికుల కుటుంబాలు ఒక్కక్కరికీ 25 లక్షలు ఎక్స్ గ్రేషియా సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలియజేశారు.

గురువారం ఉదయం దుర్ఘటన సమాచారం అందిన వెంటనే జిల్లా కలె క్టర్ కృతికా శుక్లా, అధికారులతో హుటా హుటిన జి.రాగంపేటలోని అయిల్ ఫ్యాక్టరీన సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద కారణాలను విచారించారు. ఉదయం 7 గంటల సమయంలో ఫ్యాక్టరీలోని అయిల్ ట్యాంక్ ను శుభ్రపరిచే సందర్భంలో ఊపిరి ఆడక 7 గురు వ్యక్తులు మరణించారని, వీరిలో 5గురు అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరుకు చెందిన వారు కాగా, మరో ఇద్దరు పెద్దాపురం మండలం పులిమేరు

(మిగతా 2లో)

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

న్యూఢిల్లీ: రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సార్వత్రిక ఎన్నికలకు ముందు కీలకమైన ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఉపాధ్యాయ పట్టభద్ర స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ పోటీ ఉన్న విషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అధికార పార్టీలు.. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ముఖ్యంగా ఏపీ విషయానికి వస్తే.. ఎప్పటి నుంచో దీనికి కసరత్తు జరుగుతోంది. ఓటర్ల గుర్తింపు నుంచి జాబితాల వరకు అనేక వివాదాలు కూడా నడిచాయి. ఇక ఈ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం

(మిగతా 2లో)

మెరుగైన పనితీరు కనబర్చాలి: సీఎం

తాడేపల్లి: ఆదాయార్జన శాఖలపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కోవిడ్ పరిస్థితులను దాటుకుని ఆదాయాలు గాడిలో పడుతున్నాయని అధికారులు అన్నారు. లక్ష్యాలకు దగ్గరగా ఆదాయాలు ఉన్నాయని అధికారులు వివరించారు. డిసెంబర్-2022 వరకూ జిఎస్టీ వసూళ్లలో దేశ సగటు 24.8 శాతం. ఏపీలో వసూళ్లు 26.2 శాతం. తెలంగాణ(17.3శాతం), తమిళనాడు(24.9 శాతం), గుజరాత్(20.2శాతం) కన్నా మెరుగైన వసూళ్లు ఉన్నట్లుగా అధికారులు వెల్లడించారు.

జిఎస్టీ వసూళ్లు 2022 జనవరి నాటికి రూ. 26,360.28కోట్లు ఉంటే, 2023 జనవరి నాటికి రూ. 28,181.86 కోట్లు వసూళ్లు వచ్చాయని, గత ఏడాది ఇదే కాలపరిమితితో పోల్చుకుంటే 6.91 శాతం పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు. జిఎస్టీ, పెట్రోలు, ప్రొఫెషనల్ ట్యాక్స్, ఎక్సైజ్ ఆదాయాలను కలిపిచూస్తే జనవరి 2023 నాటికి ఆదాయాల లక్ష్యం రూ. 46,231 కోట్లు కాగా, రూ.43,206.03 కోట్లకు చేరుకున్నామని, దాదాపు 94శాతం లక్ష్యాన్ని సాధించినట్లుగా అధికారులు వెల్లడించారు.

గతంలో సీఎం ఇచ్చిన ఆదేశాల మేరకు పన్ను వసూలు యంత్రాంగంలో కీలక మార్పులు

(మిగతా 2లో)

బీచ్ శాండ్ మైనింగ్‌లో అక్రమాలను ఎలా నిరోధిస్తారు?

న్యూఢిల్లీ: అరుదైన ఖనిజాలు, మూలకాలు లభించే బీచ్ శాండ్ మైనింగ్‌లో ప్రైవేట్ సంస్థలు పాల్గొనేలా అనుమతిస్తున్న కేంద్ర ప్రభుత్వం అందులో అక్రమాలు జరగకుండా నిరోధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటోంది అని గురువారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి అనుబంధ ప్రశ్న వేశారు.

దీనికి పీఎంవో సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ జవాబిస్తూ సభ్యుడు లేవనెత్తిన ప్రశ్న సరైనదేనని అన్నారు. గడచిన ఏడెనిమిదేళ్లలో జరిగిన పరిణామాలను పరిశీలిస్తే బీచ్ శాండ్ మైనింగ్‌లో అక్రమాలు జరగకుండా నిరోధించేందుకు తీసుకుంటున్న చర్యలలో ఎలాంటి మెరుగుదల కనిపిస్తోందో స్పష్టమవుతుందని అన్నారు. గ్రానైట్ తవ్వకాల కోసం లైసెన్సులు పొందిన ప్రైవేట్ సంస్థలు అణు రియాక్టర్లలో వినియోగించే థోరియం తయారీకి అవసరమైన మోనజైట్ వంటి నిక్షేపాలను భారీగా స్టాకింగ్ చేశారు.

ఈ ప్రభుత్వం

(మిగతా 2లో)

హోమ గుండాలను సందర్శించిన స్వాత్మానందేంద్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదాపీఠం పర్యవేక్షణలో కురుక్షేత్ర వేదికగా చేపడుతున్న శ్రీ లక్ష చండీ మహాయజ్ఞం ఏర్పాట్లను ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి పరిశీలించారు. గుంతి మందిర్ సమీపంలోని యజ్ఞభూమిలో ప్రత్యేకంగా నిర్మించిన 110 హోమ గుండాలను సందర్శించారు. లక్ష చండీ పారాయణ హోమాలు చేసేందుకు తగిన విధంగా నిర్మించారో లేదో తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు. యజ్ఞంలో వినియోగించనున్న కలశాలను, ద్రవ్యాలను పరిశీలించారు. అనంతరం నిర్వాహకులు, పండితులతో సమావేశమయ్యారు. క్రతువు ప్రారంభానికి ఒకరోజు ముందే యాగశాలను పండితులకు అప్పగించాలని సూచించారు. యజ్ఞం పరిపూర్ణమయ్యేందుకు వీలుగా 10వ తేదీ రాత్రికే యాగశాల ప్రవేశం చేయాలని పండితులకు సూచించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం తదితర ముఖ్య పూజలను అదే సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. యజ్ఞకర్తలకు అవసరమైన ద్రవ్యాలను అందించేలా సహాయకులకు

(మిగతా 2లో)

భూముల రీ సర్వే వేగవంతం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష (రీ సర్వే) పనులను వేగవంతం చేయాలని సిసిఎలిచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ జిల్లా కలక్టర్ , జాయింట్ కలెక్టర్లు ను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష (రి సర్వే), భూముల మ్యుటేషన్లు మొదలగు అంశాల ప్రగతి వివరాలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి గురువారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎలిచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ భూముల హద్దులు ఖచ్చితత్వం తో ఉండాలని అన్నారు . సర్వే పూర్తయిన గ్రామాల వివరాలను ఎలక్ట్రానిక్ రిజర్వర్స్ ద్వారా కలెక్టర్లు నిర్వహించాలని పేర్కొన్నారు . మారుమూల గ్రామాలలో కూడా సర్వే చేసి హక్కు పత్రాలు ప్రజలకు అందించాలని, ఇందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు .సెండింగ్ లో ఉన్న జగనన్న ఇంటి

(మిగతా 2లో)

సర్వేశ్వరశర్మకు ప్రతిష్టాత్మక కామన్వెల్త్ డిగ్రీ

ఫ్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు కూడా...

డిగ్రీని చూపుతున్న సర్వేశ్వర శర్మ

అమలాపురం, (విశాఖ సమాచారమ్): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన సైన్సు రచయిత, కోనసీమ సైన్సు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సీపీ సర్వేశ్వర శర్మకు కామన్వెల్త్ ఒకేషనల్ విశ్వవిద్యాలయం అత్యంత ప్రతిష్టాత్మకమైన డి.ఎస్‌సి (డాక్టర్ ఇన్ సైన్సు) డిగ్రీని ప్రదానం చేసింది. ఢిల్లీలోని గురుగ్రామ్‌లో నిర్వహించిన స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయ ప్రో-వైస్‌ఛాన్సలర్ డాక్టర్ రిపురంజన్ సిన్హా చేతులమీదుగా ఈ డిగ్రీని అందుకున్నట్లు ఆయన విలేకర్లకు తెలిపారు. స్నాతకోత్సవంలో 16 పీహెచ్‌డీ డిగ్రీలు ఉండగా... శర్మ ఒక్కరికే డి.ఎస్‌సి డిగ్రీ దక్కడం విశేషం. ఇతర శాస్త్ర రంగాల పరిశోధనల్లో భౌతికశాస్త్రం ఉపయోగపడుతున్న తీరుపై రాసిన సిద్ధాంత గ్రంథానికి ఈ డిగ్రీని ప్రదానం చేశారన్నారు. అక్కడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్వహించిన మరో కార్యక్రమంలో 'ఫ్రైడ్ ఆఫ్ ఇండియా' అవార్డును కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ సల్వాటోర్ మోకీయా అందించారన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ కు తక్షణ ఆర్థిక సాయం చేయాలి: జివిఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను, ఉక్కు శాఖ కార్యదర్శిని కలిసిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖ స్టీల్ ప్లాంట్ తక్షణ ఆర్థిక సాయం చేయాలని కోరారు

గురువారం బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావు కేంద్ర ఉక్కు మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మరియు ఉక్కు కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హాలను కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న తీవ్రమైన వర్కింగ్ క్యాపిటల్ కొరత, ప్రతికూల మార్కెట్ పరిస్థితులను వారి దృష్టికి తీసుకు రావడం జరిగింది.

ఈ సమావేశంలో ప్రస్తుతం ఉన్న ప్రతికూల పరిస్థితులు వలన ఈ సంవత్సరం విశాఖ స్టీల్ ప్లాంట్ యొక్క తక్కువ ఉత్పాదకతకు ఎదురైన పరిస్థితులను మరియు కంపెనీ యొక్క పనితీరు తెలియజేశారు.

ఆర్ఐఎన్ఎల్ క్రెడిట్ రేటింగ్ తక్కువగా ఉండటంతో బ్యాంకులు విశాఖ స్టీల్ ప్లాంట్ కు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని, అంతేకాకుండా, బ్యాంకులు ఆర్ఐఎన్ఎల్ నుండి వసూలు చేసే వడ్డీ రేటు మార్కెట్ రేట్ల కంటే చాలా ఎక్కువగా ఉందని జీవీఎల్ ఉక్కు మంత్రికి కార్యదర్శికి తెలియజేశారు.

ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ లోని మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లలో రెండు మాత్రమే పనిచేస్తున్నాయని, మూడో ఫర్నేస్ ను పని చేయించడానికి దాని ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి అవసరమైన ఆక్సిజన్ సరఫరా ఏర్పాటుకు నిధులు పెద్ద ఎత్తున అవసరమని వారికి తెలియజేశారు.

యాజమాన్యం, ఉద్యోగ సంఘాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరినప్పటికీ 2017 నుంచి స్టీల్ ప్లాంట్ కార్మికులకు వేతన సవరణ జరగకపోవడంతో ఉద్యోగులు నిరాశలో ఉన్నారని దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఉక్కు మంత్రికి, ఉక్కు కార్యదర్శికి వివరించారు

చాలాకాలంగా ఎగ్జిక్యూటివ్ ల పదోన్నతులు నిలిచిపోయాయని ఆయన తెలిపారు

స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న వర్కింగ్ క్యాపిటల్ సమస్య పరిష్కారానికి రాయ్ బరేలీ ప్లాంట్,

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 19-02-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

ఈ నెల 15నుంచి జిల్లా క్రీడా మైదానంలో జరగనున్న 13వ జాతీయ మహిళా హాకీ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఈ నెల 15నుంచి జిల్లా క్రీడా మైదానంలో జరగనున్న 13వ జాతీయ మహిళా హాకీ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

కాకినాడ జిల్లా క్రీడామైదానంలో జరగనున్న 13వ జాతీయ స్థాయి మహిళా హాకీ క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించి గురువారం మధ్యాహ్నం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా...సివిల్సా, నగరపాలక సంస్థ, జేఎన్టీయూ, వైద్య ఆరోగ్యం, సమాచార పౌర సంబంధాలు, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, విద్యా, రంగరాయ వైద్య కళాశాల, సెట్రాజ్, హాకీ క్రీడల కోఆర్డినేటర్ తదితరులతో కలిసి ఏర్పాట్లుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ హాకీ ఇండియా ఆధ్వర్యంలో హాకీ ఆంధ్ర ప్రదేశ్ సంఘం నిర్వహిస్తున్న 13వ జాతీయస్థాయి మహిళా హాకీ పోటీలకు కాకినాడ జిల్లా ఆతిథ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 నుంచి 26వరకు తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ హాకీ క్రీడా పోటీల్లో సుమారుగా 26 రాష్ట్రాల జట్లకు సంబంధించి సుమారు 600 మంది మహిళా క్రీడాకారులు పాల్గొనేందుకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 50మంది హాకీ ఇండియా, మరో 40మంది ఇతర అతిథులు హాజరుకానున్నారన్నారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనడానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం జరిగిన జూనియర్ హాకీ పోటీలు నిర్వహించడం జరిగిందని, ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని క్రీడా పోటీలను అహ్లాదకరమైన వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలనన్నారు. జిల్లా క్రీడా మైదానంలో పారిశుధ్య పనులు, తాగునీరు, మొబైల్ టాయిలెట్స్, నగరంలో హోర్డింగ్స్ ఏర్పాటు, గ్రౌండ్ చదును వంటి పనులను కాకినాడ నగరపాలక సంస్థ ఏర్పాటు చేయాలని కాకినాడ కమిషనర్ ను కలెక్టరు ఆదేశించారు. అదేవిధంగా ఆరోగ్య శాఖకు సంబంధించి ప్రత్యేక వైద్య శిబిరం, ప్రత్యేక అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ శాఖ సంబంధించి ప్రత్యేక బందోబస్తుతో పాటు ట్రాఫిక్ సమస్యల తలత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, రిజర్వుడ్ పోలీస్ అధనపు ఎస్పీ బి. సత్యనారాయణ, జేఎన్టీయూ రిజిస్టర్ డా ఎల్. సుమలత, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె రమేష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎం శాంతి ప్రభ, ఆర్ఎంపీ ప్రిన్సిపల్ డా. నరసింహారావు, ఆర్డీవో పీవి సాయిప్రసాద్, ఇంచార్జ్ డీఆవో ఆర్డీ దానియల్ రాజ్, సెట్రాజ్ సీఈవో డీఎస్ సునీత,

హాకీ ఇండియా కాంపిటేషన్ సీనియర్ మేనేజర్ విక్రమ్, హాకీ క్రీడా పోటీల కో-ఆర్డినేటర్ వి.రవిరాజు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ శ్రీనివాసరావు, కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గొంప గ్రామం లో అశ్లీల నృత్యాలు రావికమతం ఎస్ ఐ పై చర్యలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో గొంప గ్రామం లో శ్రీ పైడి తల్లమ్మ ఉత్సవాలు లో భాగంగా అశ్లీల నృత్యాలు నిర్వహించడం జరిగాయి.ఈ డాన్స్ లు యువకులు వీడియోలు తీసి హల్చల్ చేయగా అనకాపల్లి జిల్లా ఎస్ పి గౌతమి పాలి ద్రుష్టి కి వెళ్ళింది ఈ విషయం మీద ఆవిడా తీవ్ర%శ% గా స్పందించారు. ఎస్ పి ఆదేశలు తో కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్, రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరావు హుటా హుటిన సంఘటన స్థలం కీ చేరుకొని అస్లిన నృత్యాలు ఏర్పాటు చేసిన వంట చంద్రరావు, కంటరెడ్డి సత్తిబాబు, మట్టా చిరంజీవి 3 అనే ముగ్గురు వ్యక్తిలు పై కేసు నమోదు చేసినట్టు కొత్తకోట సీఐ తెలిపారు. అస్లీనా డాన్స్ వేసిన ట్రాన్సజెండర్ ల కు కౌన్సిలింగ్ ఇచ్చి పంపామన్నారు. గ్రామ దేవత ల పండగ లో సాంస్కృతిక కార్యక్రమం లు, భక్తి భావం పెంచే కార్యక్రమం లు ఏర్పాట్లు చేయాలనీ సీఐ తెలిపారు. ఈ విషయం పై రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ పై క్రమ శిక్షణ చర్యలు తీసున్నట్టు జరిగింది

పంచాంగం

శుక్రవారం 10-02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

తిథి : బ. పంచమి తె. 05.52
నక్షత్రం : హస్త రా. 09.49
వర్జ్యం : తె. 07.33 ల 08.52 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బాగాది జగన్నాథ రావు అన్నారు. ప్రతి నెల 9వ తేదీన జరిగే ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పి.ఎం.ఎస్.ఎం.ఎ) కార్యక్రమాన్ని కె.ఆర్.బి.పురం, కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గురు వారం పరిశీలించారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సరిగ్గా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి నెలా ఆరోగ్య కేంద్రం వద్ద జరిగే రక్త పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని, రక్త హీనత ఉన్న గర్భిణీ స్త్రీలకు ఇచ్చే మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలని కోరారు. మూడు అంతకంటే ఎక్కువ ప్రసవాలు జరిగిన మహిళలు గర్భ నిరోధక ఆపరేషన్స్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం మహా భాగ్యం అని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం అని ఆయన అన్నారు. ఇంటి ఇల్లాలు ఆరోగ్యం బావుంటే కుటుంబ ఆరోగ్యం బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, రక్త పరీక్షల తీరు పర్యవేక్షించి వైద్యులకు గర్భనిరోధక ఆపరేషన్లు చేయించు కొమని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు..

(మొదటి పేజీ తరువాయిలు)

కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

గ్రామానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. పాడేరుకు చెందిన 5 గురు వ్యక్తులు, చెచంగి కృష్ణ (35), చెచంగి నరసింహా (38), చెచంగి సాగర్ (20), కురవడు బంజాబాబు, కుర్రా రామారావు కాగా, పులిమేరుకు చెందిన ఇరువురు వ్యక్తులు కట్టమూరి జగదీష్ (25), యల్లమిల్లి దుర్గాప్రసాద్ ఉన్నారు. ప్రమాదం వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామని, ఒక్కొక్కరికీ 25 లక్షలు వంతున ఎక్స్ గ్రేషియా సహాయన్ని ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి ప్రమాదం జరిగిన ఫాక్టరీని సీజ్ చేయడం జరిగిందని, ప్రమాదానికి కారణాలపై సమగ్ర విచారణకు జాయింట్ కలెక్టర్, డిప్యూటీ ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్, జిల్లా పరిశ్రమల అధికారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ, పెద్దాపురం ఆర్డీవో లతో కూడిన ఐదుగురులు అధికారుల బృందాన్ని నియమించామని, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని ఈ బృందాన్ని ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని కలెక్టర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు, డిప్యూటీ ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ రాధాకృష్ణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ దవులూరి దొరబాబు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

తాజా షెడ్యూల్ విడుదల చేసింది.

తెలంగాణలో..

తెలంగాణలో సయ్యద్ అప్సాన్ జాఫ్రి ఎమ్మెల్సీ పదవి కాలం ముగిస్తున్న నేపథ్యంలో షెడ్యూల్ వెలువడింది. దీని ప్రకారం ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఎన్నికల పోలింగ్ మార్చి 13న జరగనుంది. ఫలితం అదే నెల 16 న విడుదల కానుంది.

తెలంగాణలో మహబూబ్నగర్ రంగారెడ్డి పరిధిలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది.

ఆంధ్రప్రదేశ్ లో...

ఏపీలో టీచర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదల చేశారు.

ఏపీలో 13 ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. 8 స్థానిక సంస్థల నియోజకవర్గాలు మూడు గ్రాడ్యుయేట్ రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

నోటిఫికేషన్ జారీ ఈ నెల 16న. పోలింగ్ మార్చి 13న జరగనుంది. ఎన్నికల ఫలితాలు అదే నెల 16న విడుదల కానున్నాయి.

ఏపీలో టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలు ఇవి..1. ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు జిల్లాలు

2. కడప - అనంతపురం - కర్నూలు జిల్లాలు,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు

1. ప్రకాశం- నెల్లూరు-చిత్తూరు,2. కడప- అనంతపురం-కర్నూలు

3. శ్రీకాకుళం- విజయనగరం- విశాఖపట్నం

మెరుగైన పనితీరు కనబర్చాలి: సీఎం

తీసుకువచ్చామని అధికారులు తెలిపారు. పన్ను చెల్లింపు దారులకు సౌలభ్యమైన విధానాల ద్వారా ఆదాయాలు మెరుగుపడుతున్నాయని, విధానాలను సరళీకరించుకోవడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని వెల్లడించారు. డేటా అనలిటిక్స్ వల్ల వనూళ్లు మెరుగుపడుతున్నాయన్న అధికారులు.. సిబ్బందికి శిక్షణ, వారి సమర్థతను మెరుగుపరుచుకుంటున్నామని తెలిపారు.

టాక్స్ అసెస్మెంట్‌ను ఆటోమేటిక్ పద్ధతుల్లో అందించే వ్యవస్థను నిర్మించుకున్నామని, దీనివల్ల పన్ను చెల్లింపుదారులకు మరింత సులభంగా సేవలు అందిస్తున్నామని, డివిజన్ స్థాయిలో కేంద్రీకృత రిజిస్ట్రేషన్ యూనిట్లు ఏర్పాటు చేశామని చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు పారదర్శక పద్ధతులను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.

ఏపీ కన్నా మెరుగైన పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాల్లో విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్న సీఎం జగన్, తద్వారా మంచి విధానాలను రాష్ట్రంలో అమలు చేయాలని సూచించారు. గనులు-ఖనిజ శాఖలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి 6 వరకూ రూ.3,649 కోట్ల ఆర్జన కాగా నిర్దేశించుకున్న లక్ష్యాన్ని నూటికి నూరు శాతం చేరుకున్నామని అధికారులు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి 6 నాటికి రూ.2,220 కోట్ల ఆర్జన. నిర్దేశించుకున్న రూ.5వేల కోట్ల ఆదాయ లక్ష్యాన్ని దాదాపుగా చేరుకుంటామని, అపరేషన్‌లో లేని గనులను అపరేషన్‌లోకి తీసుకొచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

రవాణా శాఖలో ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి నాటికి లక్ష్యంగా రూ. 3,852.93 కోట్లు కాగా, రూ.3,657.89 కోట్లకు చేరుకున్నామని అధికారులు తెలిపారు. కోవిడ్ లాంటి పరిస్థితులు పూర్తిగా పోయి... పరిస్థితులు నెమ్మదిగా గాడిలో పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలను విక్రయించడానికి అన్నిరకాల చర్యలు తీసుకున్నామని, మూడు దశల్లో విక్రయానికి అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నామని అధికారుల వెల్లడించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి(ఎక్సైజ్ శాఖ) కె నారాయణ స్వామి, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, సీఎస్ డాక్టర్ కే ఎస్ జవహర్‌రెడ్డి, ఆటవీపర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, గనులు భూగర్భశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా, రవాణాశాఖ కమిషనర్ పి ఎస్ ఆర్ అంజనేయులు, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ ఎం గిరిజా శంకర్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, ఏపి అటవీ అభివృద్ధి సంస్థ సీఈఎం ఎం రేవతి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ కమిషనర్ రామకృష్ణ, ఏపీ స్టేట్ విపరేజెస్ కార్పొరేషన్ ఎండీ డి వాసుదేవరెడ్డి, గనులశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జేబ్ శాండ్ మైనింగ్‌లో అక్రమాలను ఎలా నిరోధిస్తారు?

అధికారంలోకి వచ్చిన తర్వాత అరుదైన ఖనిజాలు, మూలకాల స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి చెప్పారు. మైనింగ్ చేస్తున్న ఖనిజ నిక్షేపాలో వాటి వివిధ ఆకృతులను నిర్ధారించేందుకు శాటిలైట్ ఇమేజింగ్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. అరుదైన ఖనిజ నిక్షేపాల మైనింగ్‌లో పాల్గొంటున్నది ప్రైవేట్ సంస్థా లేక ప్రభుత్వ రంగ సంస్థా అన్న దానితో నిమిత్తం లేకుండా స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు చేపడుతున్న చర్యలలో తోడ్పడవలసిందిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని పదేపదే కోరుతున్నామని అన్నారు.

హెూమ గుండాలను సందర్శించిన స్వాత్మానందేంద్ర

శిక్షణ ఇవ్వాలని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని తెలిపారు. భారతావనిలో మునుపెన్నడూ సంకల్పించని ఈ మహాయజ్ఞాన్ని భక్తులంతా వీక్షించాలని సూచించారు. యజ్ఞాన్ని దర్శించిన వారికి ద్వాపరయుగంలో ధర్మరాజు నిర్వహించిన రాజసూయ యాగంలో పాల్గొన్న ఫలితం ఉంటుందని అన్నారు

భూముల రీ సర్వే వేగవంతం చేయాలి

స్థలాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సచివాలయాల ద్వారా చాలా సులభతరం చేయడమైనదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి వివాదాలు లేకుండా అధికారులు సంతకం చేసి, పూర్తి స్థాయిలో అప్లోడ్ చేయాలని తెలియజేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ కె .ఎస్. విశ్వనాథన్ , సర్వే విభాగం సహాయ సంచాలకులు ఆర్.విజయ కుమార్, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సత్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ కు తక్షణ ఆర్థిక సాయం చేయాలి: జివిఎల్

విశాఖ నగరంలోని 22 ఎకరాల భూమి వంటి ప్రాధాన్యత లేని ఆస్తులను విక్రయించేందుకు అనుమతించాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఉక్కు శాఖ మంత్రిని, ఉక్కు కార్యదర్శిని కోరారు..

ఆర్ఐఎన్ఎల్ పూర్తిస్థాయిలో పని చేసేలా, ఆర్ఐఎన్ఎల్ ను లాభాల్లోనికి తీసుకువచ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర మంత్రిని కోరారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్ర ప్రదేశ్ లోనే అతిపెద్ద పారిశ్రామిక యూనిట్ అని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, లక్షకు పైగా కుటుంబాల జీవనోపాధికి దాని పనితీరు కీలకమని ఎంపీ జీవీఎల్ పేర్కొన్నారు.

అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై నేడు రాజకీయ పక్షాలతో సమావేశం

విజయనగరం: జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్టోబరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీమతి ఏ సూర్యకుమారి తెలిపారు. మధ్యాహ్నం 3-00 గంటలకు నిర్వహించే సమావేశంలో 1400 కు పైగా ఓటర్లు వున్న చోట, సుమారుగా 1400 ఓటర్లకు కాస్త తక్కువగా వున్న చోట అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చించి ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా మరికొన్ని పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పుపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని పేర్కొన్నారు.

SRI SANKARAMATHAM, VISAKHAPATNAM.
INVITATION

Srirasthu Subhamasthu Avignamasthu

Sri Chandra Mouleeswaraya Namaha

JAYA JAYA SANKARA HARA HARA SANKARA

Sri Sankara Bhagavat Paadaachaarya Paramparaagata Moolamnaaya Sarvagnyapeetha
Sri Kanchi kamakoti Pithadheeswarulu Jagadguru Sri Sankaracharya of Kanchipuram

Sri Sri Sri Sankara Vijayendra Sarswathi Maha Swami Varu
Has been camping at Visakhapatnam being part of Dharma Vijaya Yatra
and has been blessing the devout.
On the occassion of His Holiness completing Visakhapatnam Yatra
citizens of Visakhapatnam are gratefully organizing

POURA ABHIVANDANA SABHA
at
AU CONVENTION CENTER,Beach Road,
from 5.00 PM onwards on Tuesday, 21-02-2023
We earnestly request the countless devotees with there family and friends
to take part in this auspicious function and be blessed by Sri Swami Varu

Your's in Devotional Service
Sri Sankara Matham.

CONTACT PHONE NUMBERS
98480 90255 | 98482 65155 | 91330 74370 | 98496 45932

విశాఖ సమాచారమ్

శుక్రవారం 10-02-2023

దేవుడంటే ఏంటి? పూజ చేయకపోతే ఏమవుతుంది?

దేవుడంటే ఏంటి? పూజ చేయకపోతే ఏమవుతుంది? అని... చిన్నపిల్లలే కాదు ..నేడు చదువుకున్న పెద్దవాళ్ళు కూడా అడిగే ప్రశ్న ఇది

మనవాళ్లు వెంటనే చెప్పే సమాధానం.. " అలా మాట్లాడితే కళ్లుపోతాయి" అని .

మనకు భవవంతుని గురించి అవగాహనలేనప్పుడు... చెప్పడం చేతగానప్పుడు... మనం వాడే మాట అదే!.

కళ్లు పోగొట్టడానికి దేవుడేం శాడిస్ట్ కాదు గదా !.

మనం చెప్పాల్సిన సమాధానం అది కాదు.

తెలియని వారికి అలా చెప్పడం వల్ల ...వారికి దేవునిపై మనను విరిగే ప్రమాదం ఉందని గ్రహించాలి.

పూజ అనేది కూడా ఒక యోగ ప్రక్రియ, . మనసుతో చేసే వ్యాయామం.

మన తెలివితేటలు, జ్ఞానం పెరగడానికి ....మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే ప్రక్రియ.

దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ ప్రక్రియ.

రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట.

ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు.

అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది

ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది.

పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పండి.

మన హిందూ ధర్మాన్ని ప్రోత్సహించండి.

అదే సమయంలో మూడ విశ్వాసాలకు దూరం గా ఉండే విధంగా పిల్లలను తయారు చేయాల్సిన భాధ్యత కూడా పెద్దవారిపై ఉంది.

1. మూలవిరాట్ : భూమిలో ఎక్కడైయితే electronic & magnetic తరంగాలు కలుస్తాయో అక్కడ మూల విరాట్ ఉంటుంది. ప్రతిష్ఠించే ముందు రాగి రేకులను కాల్చి ఉంచుతారు. అవి ఈ తరంగాలకు catalystగా పని చేస్తాయి.

2. ప్రదక్షిణ మనం : గుడి చుట్టు clockwise direction లో తిరిగినపుడు ఆ తరంగాల శక్తి మన దేహానికి వస్తుంది. గుడిలోనే దేవుడు వుంటాడా అనేది ఒక వాదన.. ఎక్కడైన వుంటాడు కాని ఈ దేవాలయ దర్శనం అందుకు పెట్టారు. పుణ్యక్షేత్రాలు vedic architecture మీద ఆధారపడి వుంటాయి. యివి మన శరీరం లోని షట్ చక్రాలను ప్రభావితం చేస్తాయి.

3. అభరణాలతో దర్శనం : ఆడవారిని మగవారిని నగలు వేసుకుని గుడికి వెళ్ళమనేది మన సంపదను చూపించడానికి కాదు.. బంగారం వంటివి ఈ తరంగాలను బాగా గ్రహిస్తాయని.

4. కొబ్బరి కాయ: ఇది స్వచ్ఛతకు గుర్తు. పై టెంక మన అహంకారాన్ని.. దాన్ని పగలగొడితే వచ్చే కొబ్బరి మన కల్మషం లేని మనసును.. అవతలి వారి ప్రేమ కొబ్బరినీళ్ళు అంత తియ్యగా ఉంటాయి అనడానికి సంకేతం.

5.మంత్రాలు: ఉదాహరణకు మనం ఒక ఫోన్ నెంబర్ గుర్తుంచుకోవాలి అంటే 96.. 26.. అలా ఒక పద్ధతిలో అమరుస్తాం.. అంటే మనకి తెలియకుండానే neurons ని ఆక్టివేట్ చేసి డేటా ని దాస్తున్నాం.. అదే విధంగా మంత్రోచ్ఛారణలు అక్షర నియమంతో ఒక లయను కల్గి neuronలను ఉత్తేజపరుపస్తాయి.

6. గర్భగుడి: గర్భగుడి ద్వారం ఒక వైపుకు ఉండటం వల్ల ఆ శక్తిని మన శరీరం గ్రహిస్తుంది. అందుకే మరీ ఎదురుగా కాక ఒక వైపుకు ఉండమంటారు.

7.అభిషేకం: విగ్రహాలు పంచ లోహాలతో ఉంటాయి.. వాటికి పాలు తేనె వంటి వాటితో అభిషేకించినపుడు కింద ఉన్న తరంగాల శక్తితో ఔషధ గుణాన్ని సంతరించుకుంటాయి. అంతేగాని సినీ కటౌట్ లకు పాలాభిషేకాలు మూర్ఖత్వం.

8. హారతి: పచ్చ కర్పూరానికి ఎన్నో ఔషధ గుణాలు.. హారతి తీసుకునేటపుడు ఆ వెచ్చదనాన్ని మన కంటికి తగిలేలా చేయాలి.. దీనికి ఆయుర్వేద పరిభాష లో స్వేదకర్మ అని పేరు. ఊరికే గాల్లో హారతి తీసుకుంటే చాలదు.

9. తీర్థం: ఇందులో పచ్చ కర్పూరం.. తులసి.. లవంగాలు ఇలా ఎన్నో.. పంచామృతంతో అభిషేకం చేసినవి తీర్థం గా ఇస్తారు.

10. మడి: తడిబట్టలకి ఆక్సిజన్ ని ఎక్కువగా తీసుకునే గుణం ఉంటుంది.. అందుకే మడి..!

వారి ప్రవర్తన బాధాకరం.. విపక్షాలు విసిరే బురదలోనూ 'కమలం' వికసిస్తుంది

దిల్లీ: తమ ప్రభుత్వంపై విపక్షాలు ఎంతగా బురదచల్లినా 'కమలం' మరింతగా వికసిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అదానీ వ్యవహారంపై రాజ్యసభలో విపక్ష పార్టీల ఎంపీలు వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలు చేస్తూ తన ప్రసంగానికి అడ్డు తగలడంపై ప్రధాని తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. కొందరు ఎంపీల భాష, ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించిన ప్రధాని.. గత కాంగ్రెస్ పాలనను ఎండగడుతూనే విపక్షాల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "విపక్షాల తీరు చూస్తుంటే బాధేస్తోంది. ఇలాంటి ముఖ్యమైన సభలో నినాదాలు చేయడం దురదృష్టకరం. ప్రజా సమస్యలపై చర్చించాలన్న ఆలోచన వారికి లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన కీలక సభలో ఇలా ప్రవర్తిస్తారా? మీరు విసిరే బురదలో కూడా 'కమలం' (భాజపా ఎన్నికల గుర్తు) వికసిస్తుంది. యూపీఏ ప్రభుత్వం ఏ సమస్యకూ పరిష్కారం చూపలేదు. దేశ ప్రగతిని నాశనం చేసింది. చిన్న చిన్న దేశాలు పురోగమిస్తున్న సమయంలో ఆరు దశాబ్దాల కాలాన్ని మన దేశం కోల్పోయింది. పరిష్కారం చూపేవాళ్లను అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. ఎంత అడ్డుకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో మేం ఏమాత్రం వెనకడుగు వేయం. మా విధానాలతో దేశంలో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపగలుగుతున్నాం" అని ప్రధాని అన్నారు.

అసలైన లౌకికత్వం ఏంటో మేం చూపించాం..

"గత మూడు నాలుగేళ్లలోనే 11 కోట్ల ఇళ్లకు తాగునీరు అందించాం. 2014కు ముందు ఆ సంఖ్య కేవలం 3 కోట్లుగా మాత్రమే ఉండేది. 2014 వరకు దేశంలో సగం మందికి పైగా ప్రజలకు బ్యాంకింగ్ సదుపాయమే లేదు. గత తొమ్మిదేళ్లలో 48 కోట్ల ఖాతాలు తెరిపించాం. గత కొన్నేళ్లుగా మేం జన్ ధన్ ఆధార్ మొబైల్ ట్రినిటీ ద్వారా నేరుగా లబ్ధిదారులకు రూ.24లక్షల కోట్లు పంపిణీ చేశాం. ఆజాదీ కా అమృత్ కాల్ సమయంలో అందరికీ ప్రభుత్వ పథకాలతో ప్రయోజనం కలిగేలా ప్రజల సంతృప్త స్థాయిలను అందుకొనేలా పనిచేస్తున్నాం. ఇదే నిజమైన సెక్యులరిజం. మేం సామాన్యుడి ముందుకు పథకాలు తీసుకెళ్లాం. 18వేలకు పైగా గిరిజన గ్రామాల్లో విద్యుత్తు వెలుగులు నింపాం. దేశ ప్రజల విశ్వాసం గెలుచుకున్నాం. మారుమూల పల్లెలను అభివృద్ధి చేశాం. కాంగ్రెస్ గత 4 దశాబ్దాలకు పైగా 'గరీబీ హఠావ్' నినాదంతోనే కాలం వెళ్లదీసింది. ఎలాంటి వివక్ష లేకుండా అన్ని వర్గాల ప్రజలకూ మేం సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం" అన్నారు.

దేశం మా వెంటే..

"దేశం మా వెంటే ఉంది. దేశ ప్రజలు మమ్మల్నే విశ్వసిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నారు. వారిని ఎప్పటికప్పుడు శిక్షిస్తున్నారు. గిరిజనుల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో గతంలో పనిచేసే ఉండి ఉంటే.. ఇప్పుడు వారి కోసం మేం ఇంత కష్టపడాల్సిన అవసరం ఉండేది కాదు. కాంగ్రెస్ పార్టీ ఆర్థిక, సామాజిక, రాజకీయ విధానాలన్నీ ఓటు బ్యాంకు రాజకీయాలపైనే ఆధారపడి ఉంటాయి" అని ప్రధాని విరుచుకుపడ్డారు.

ప్రతిపక్షాలు సైన్స్‌కు వ్యతిరేకం.. వాళ్లకు రాజకీయాలే కావాలి..

ఆదివాసీల కోసం తొలిసారిగా ఐదు రెట్లు నిధులు ఖర్చుచేశాం. వారికోసం ఈ బడ్జెట్‌లో రూ.1.20లక్షల కోట్లు కేటాయించాం. నిర్ణయాలు తీసుకోవడంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాం.. అంతేకాకుండా వారి సాధికారత కోసం మా ప్రభుత్వం పనిచేస్తోంది. ఏదో గాలిమాటలాలా కాకుండా.. మేం కష్టపడి పనిచేసి శాస్త్ర సాంకేతికత ద్వారా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నాం. కొవిడ్ కష్టకాలంలో టీకాలు అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలపైనా కొందరు నేతలు దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేశారు. మన శాస్త్రవేత్తలు రూపొందించిన టీకాలే 150 దేశాల ప్రజలను కాపాడాయి. ప్రతిపక్షాలు సైన్స్‌కు, టెక్నాలజీకి వ్యతిరేకం.. దేశం గురించి వారికేం బాధలేదు.. ఎప్పుడూ రాజకీయాలే చేస్తారు. ప్రభుత్వం విధానాలను సవరించడం ద్వారా డ్రోన్ల వాడకం సామాన్యులకు ప్రయోజనం చేకూరుస్తోంది. విపక్షాలు అర్థసత్యాలతో కొత్త కథలు సృష్టించడం ద్వారా అసత్యాలను వ్యాప్తి చేస్తున్నాయి. రక్షణ రంగంలో భారత్ ఎగుమతులు ప్రస్తుతం రూ.లక్ష కోట్లకు పైనే ఉన్నాయి. దేశం ఆత్మనిర్భరత సాధించే దిశగా ఈ విభాగంలో కొత్త కంపెనీలు ప్రవేశిస్తున్నాయి" అని ప్రధాని అన్నారు.

మరి, ఇంటి పేరులో నెహ్రూ అని ఎందుకు పెట్టుకోలేదు!

"కాంగ్రెస్ పాలకులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేశారు. ఇందిరా గాంధీ 50 సార్లకు పైగా ఆర్టికల్ 356ను ప్రయోగించి ప్రభుత్వాలను పడగొట్టారు. ఎన్టీఆర్ చికిత్స కోసం అమెరికా వెళ్తే ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టారు. ఎంజీఆర్ వంటి దిగ్గజాల ప్రభుత్వాలను కాంగ్రెస్ అక్రమంగా పడగొట్టింది. కాంగ్రెస్ పాలకులు 600లకు పైగా పథకాలకు గాంధీ, నెహ్రూ పేర్లు పెట్టారు (ఓ పథక కథనాన్ని ఉటంకిస్తూ..). గాంధీ పేరు ఉన్న నేతలు తమ ఇంటి పేరులో నెహ్రూ అని ఎందుకు పెట్టుకోలేదు?" అని మోదీ ప్రశ్నించారు.

మరోవైపు, విపక్ష సభ్యుల ఆందోళనతో రాజ్యసభలో గందరగోళం నెలకొంది. వెల్‌లోకి దూసుకొచ్చిన పలువురు ఎంపీలు నిరసన తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ గ్రూప్ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) వేయాలని, దర్యాప్తు జరిపించాలంటూ నినాదాలు చేశారు. వారి నినాదాల మధ్యే ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

ఏం నిబంధనలు అతిక్రమించాడని లోకేశ్ పాదయాత్రను అడ్డుకుంటున్నారు?



చిత్తూరు జిల్లాలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర సందర్భంగా పోలీసులు కేసులు పెడుతుండడంపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం నిబంధనలు అతిక్రమించాడని లోకేశ్ పాదయాత్రను అడ్డుకుంటున్నారని నిలదీశారు. బయటికి రాకుండా అందరినీ బెదిరించి చంపేస్తారా? అంటూ మండిపడ్డారు.

జగన్ ఓడిపోతారని అన్ని సర్వేలు చెబుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు. ఓటమి భయంతోనే ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారని, ముందస్తు ఎన్నికలు వస్తే రాష్ట్రానికి పట్టిన పీడ విరగడవడం ఖాయమని వ్యాఖ్యానించారు.

ఫోన్ ట్యాపింగ్ అంశంపైనా చంద్రబాబు స్పందించారు. ఇంటెలిజెన్స్ చీఫ్ ఫోన్లు ట్యాప్ చేసి నివేదికలు ఇస్తున్నారని ఆరోపించారు. నివేదికలతో సీబీఐ అధికారి రఘురామిరెడ్డి కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందన్నది వాస్తవం అని, తమ ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆఖరికి జడ్జిల ఫోన్లు సైతం ట్యాప్ అవుతున్నాయని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించిన పోలీసులను వదిలేది లేదని హెచ్చరించారు.

రిమోట్ ఓటింగ్‌పై పార్టీల నుంచి అభిప్రాయ సేకరణ

న్యూఢిల్లీ,: రిమోట్ ఓటింగ్ ప్రతిపాదనపై ఎన్నికల సంఘం వివిధ రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయ సేకరణ జరుపుతోందని న్యాయ శాఖ మంత్రి కిరెణ్ రిజుజు తెలిపారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఓటింగ్ ప్రక్రియలో దేశంలోని వలస కార్మికుల భాగస్వామ్యం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) గత ఏడాది డిసెంబర్ 28న ఒక నోట్‌ను జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు సర్క్యులేట్ చేసినట్లు చెప్పారు. వలస ఓటరును ఏ విధంగా నిర్వచించాలి, వారు ఏ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించాలి, రిమోట్ ఓటింగ్ విధానం, వారి ఓట్ల లెక్కింపు, వారికి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఏ విధంగా వర్తింప చేయాలి, వారు స్వేచ్ఛగా, స్వతంత్రంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనువైన వాతావరణ కల్పించడం వంటి అంశాలపై అభిప్రాయాలు తెలియ చేయవలసిందిగా ఆ నోట్‌లో వివిధ రాజకీయ పక్షాలను కోరినట్లు మంత్రి వెల్లడించారు. దీనికి అనుగుణంగానే వివిధ రాజకీయ పార్టీలతో ఈ ఏడాది జనవరి 16న చర్చలు నిర్వహించడం జరిగింది. రిమోట్ ఓటింగ్ విధానానికి సంబంధించి న్యాయ, పాలనా, సాంకేతికపరమైన అవరోధాలను ఏ విధంగా అధిగమించవచ్చునో ఈ నెల 28లోగా రాతపూర్వకంగా తమ అభిప్రాయలు, ఆలోచనలను తెలియచేయమని ఎన్నికల సంఘం వివిధ రాజకీయ పార్టీలను కోరినట్లు మంత్రి చెప్పారు.

యోగాలో కొమ్మరెడ్డి శ్రావణికి డాక్టరేట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రం పరిశోధన విద్యార్థిని కొమ్మారెడ్డి శ్రావణికి డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు కె.రమేష్ బాబు పర్యవేక్షణలో ' ఎఫెక్ట్ ఆఫ్ హఠ యోగ ప్రాక్టీసెస్ ఆన్ బాడీ కాంపోజిషన్, పల్మనరీ ఫంక్షన్స్ అండ్ కాగ్నిటివ్ ఫంక్షన్స్ ఎమాంగ్ హెల్త్ కేర్ స్టూడెంట్స్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను శ్రావణి స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రావణిని విభాగ గౌరవ సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

లిస్ట్ ఆఫ్ అవుట్ - పేషంట్ డిపార్ట్‌మెంట్స్ పనిచేయు వారములు వివరములు - కింగ్ జార్జ్ హాస్పిటల్, విశాఖపట్నం

List of Out Patient Departments, King George Hospital, Visakhapatnam

OPD NO.	NAME OF OPD /	డిపార్ట్‌మెంట్ పేరు	TIMINGS	DAYS
1	OP REGISTRATION	ఓపి రిజిస్ట్రేషన్	8 AM TO 1 PM	MONDAY TO SATURDAY
	IP REGISTRATION	ఐపి రిజిస్ట్రేషన్	24 HOURS	DAILY
2	CASUALTY	క్యాజువాలిటీ	24 HOURS	DAILY
3	PHARMACY	ఫార్మసీ	24 HOURS	DAILY
	PHARMACY	ఫార్మసీ	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
4	DENTAL OP	డెంటల్ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO THURSDAY & SATURDAY
5	PHARMACY STORE	ఫార్మసీ స్టోర్	10 AM TO 5 PM	10 AM TO 5 PM
6	EMERGENCY OT	అత్యవసర ఒటి	24 HOURS	24 HOURS
7	INJECTION ROOM	ఇంజక్షన్ రూమ్	8 AM TO 2 PM	8 AM TO 2 PM
8	NEURO MEDICINE OP	న్యూరో మెడిసిన్ ఓపి	8 AM TO 2 PM	TUESDAY, THURSDAY, SATURDAY
8	NEURO SURGERY OP	న్యూరో సర్జరీ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
8	CARDIOLOGY OP	కార్డియాలజీ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
8	CTVS OP	సి టి వి యస్ ఓపి	8 AM TO 2 PM	MONDAY,WEDNESDAY,SATURDAY
9	GENERAL SURGERY OP	జనరల్ సర్జరీ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
10	ORTHOPAEDIC OP	ఆర్థోపెడిక్ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
11	PHYSIOTHERAPY	ఫిజియోథెరపీ	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
11A	AYURVEDIC OP	ఆయుర్వేదిక్ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
12	UROLOGY OP	యూరాలజీ ఓపి	8 AM TO 2 PM	TUESDAY, THURSDAY, SATURDAY
12	PSYCHIATRY OP	సైకియాట్రీ ఓపి	8 AM TO 2 PM	MONDAY, WEDNESDAY, FRIDAY
13	X-RAY	ఎక్స్-రే	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
14	PEDIATRIC SURGERY	పీడియాట్రిక్ సర్జరీ	8 AM TO 2 PM	MONDAY, WEDNESDAY, FRIDAY
14	MEDICAL ONCOLOGY OP	మెడికల్ ఆంకాలజీ ఓపి	8 AM TO 2 PM	MONDAY, WEDNESDAY, FRIDAY
14	RADIO THERAPY	రేడియోథెరపీ	8 AM TO 2 PM	TUESDAY, THURSDAY, SATURDAY
14	SURGICAL ONCOLOGY OP	సర్జికల్ ఆంకాలజీ ఓపి	8 AM TO 2 PM	MONDAY, WEDNESDAY, SATURDAY
15	GENERAL MEDICINE OP	జనరల్ మెడిసిన్ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
16	ANTENATAL OP	యాంటినేటల్ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
17	GYNECOLOGY OP	గైనకాలజీ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
18	FAMILY PLANNING OP	ఫ్యామిలి ప్లానింగ్ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
19	PEDIATRICS OP	పీడియాట్రిక్స్ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
20	TB CONTROL	టి బి కంట్రోల్	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
21	IRCU WARD	ఐ ఆర్ సి యు వార్డు	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
22	STD OP	యస్ టి డి ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
23	TRICU	ట్రి ఆర్ ఐ సి యు	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
24	ENDOCRINOLOGY OP	ఎండోక్రైనాలజీ ఓపి	8 AM TO 2 PM	TUESDAY, THURSDAY, SATURDAY
24	GASTROENTROLOGY OP	గ్యాస్ట్రోఎంట్రాలజీ ఓపి	8 AM TO 2 PM	WEDNESDAY, SATURDAY
24	GASTROENTROLOGY(LIVER)OP	గ్యాస్ట్రోఎంట్రాలజీ (లివర్) ఓపి	8 AM TO 2 PM	MONDAY
24	PLASTIC SURGERY OP	ప్లాస్టిక్ సర్జరీ ఓపి	8 AM TO 2 PM	TUESDAY, THURSDAY, SATURDAY
24	NEPHROLOGY OP	నెఫ్రాలజీ ఓపి	8 AM TO 2 PM	MONDAY, FRIDAY
25	DERMATOLOGY OP	డెర్మటాలజీ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
26	CLINICAL LABORATORY	క్లినికల్ లాబొరేటరీ	24 HOURS	DAILY
27	BLOOD CENTRE	బ్లడ్ సెంటర్	24 HOURS	DAILY
28	CARDIOLOGY WARD	కార్డియాలజీ వార్డు	24 HOURS	DAILY
29	RADIOLOGY (SCAN)	రేడియాలజీ (స్కాన్)	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
30	OPHTHAMOLOGY OP	ఆప్తమాలజీ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
31	NUCLEAR MEDICINE	న్యూక్లియర్ మెడిసిన్	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
32	ART CENTRE OP	ఎ ఆర్ టి సెంటర్ ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
33	DEIC OP	డి ఈ ఐ సి ఓపి	8 AM TO 2 PM	MONDAY TO SATURDAY
34	ALCOHOL DRUG & DE-ADDICTION CENTRE OP / ఆల్కహాల్ డ్రగ్ & డి-అడిక్షన్ సెంటర్ ఓపి		8 AM TO 2 PM	MONDAY TO SATURDAY

*SUNDAY OP HOLIDAY.
*24 HRS IN-PATIENT CASE SHEETS COUNTER WILL BE AVAILABLE

SUPERINTENDENT
KING GEORGE HOSPITAL
VISAKHAPATNAM

మసీదుల్లో మహిళల నమాజ్ కు అనుమతి సుప్రీంకు ముస్లిం పర్సనల్ లాబోర్డు కీలక సూచన

దేశంలోని మసీదుల్లో ముస్లిం మహిళలను నమాజ్ చేసుకునేందుకు ప్రస్తుతం అనుమతించడం లేదు. మరోవైపు దేశంలో మహిళల్ని ఇలా అడ్డుకోవడం లింగ సమానత్వ సూత్రాలకు విరుద్ధమంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలవుతున్నాయి. దీంతో ప్రాధాన్యతల్లో మహిళల్ని అడ్డుకోవడం సరికాదని గతంలోనే పేర్కొంది. ఈ కారణంతోనే కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి దేవస్థానంలోనూ మహిళల ప్రవేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే క్రమంలో మసీదుల విషయంలోనూ ముస్లిం పర్సనల్ లా బోర్డు అభిప్రాయం కోరింది.

దేశంలోని మసీదుల్లో మహిళల్ని నమాజ్ చేసుకునేందుకు అనుమతించవచ్చా లేదా అనే అంశంపై తమ అభిప్రాయాన్ని అఫిడవిట్ రూపంలో చెప్పాల్సిందిగా సుప్రీంకోర్టు ముస్లిం పర్సనల్ లా బోర్డును కోరింది. దీనిపై స్పందించిన అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు... మసీదుల్లోకి నమాజ్ చేసేందుకు మహిళ ప్రవేశానికి అనుమతి ఉందని ఇవాళ సుప్రీంకోర్టుకు వెల్లడించింది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే పురుషుల్ని, మహిళల్ని ఒకే వరుసలో నమాజ్ చేసేందుకు అనుమతించే విషయంలో మాత్రం అభ్యంతరాలు ఉన్నాయని వెల్లడించింది. ఇది ఇస్లాం సూత్రాలకు విరుద్ధమని తెలిపింది.

మసీదుల్లో మహిళల్ని నమాజ్ కు అనుమతించేట్లయితే వేర్వేరు ప్రాంగణాల్లో అనుమతించాలని సుప్రీంకోర్టుకు ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచించింది. ఇస్లాం మత గ్రంథాలు, సిద్ధాంతాలు, మత విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుంటే, మసీదుల్లో నమాజ్ కోసం మసీదుల్లోకి మహిళల ప్రవేశం అనుమతించవచ్చని ముస్లిం పర్సనల్ లాబోర్డు సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో పేర్కొంది. ఎక్కడ కొత్త మసీదులు నిర్మించినా మహిళలకు తగిన స్థలం కల్పించే అంశాన్ని గుర్తుంచుకోవాలని బోర్డు ముస్లిం సమాజానికి సైతం విజ్ఞప్తి చేసింది.

2020లో ఫర్హా అన్వర్ హుస్సేన్ షేక్ అనే మహిళ సుప్రీంకోర్టులో మహిళలకు మసీదుల్లో నమాజ్ కు అనుమతించాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దేశంలోని మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశాన్ని నిషేధించే చర్యల్ని చట్టవిరుద్ధమైనవి, రాజ్యాంగ విరుద్ధమైనవిగా ప్రకటించాలని కోరారు. ఈ పిటిషన్‌ను మార్చిలో సుప్రీంకోర్టు విచారించబోతోంది.

ఈ డబ్ల్యూఎస్ కోటా క్రింద కాపులు?

అమరావతి: ఉభయ గోదావరి జిల్లాలు సహా .. రాష్ట్రంలో 15 శాతంగా ఉన్న కాపు సామాజిక వర్గానికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ మరోసారి తెరమీదికి వచ్చింది. గత ఎన్నికలకు ముందు.. సీఎంజగన్ ఈ పని తాను చేయలేనని.. ఇది న్యాయ స్థానాలు.. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని తేల్చి చెప్పారు. అయితే.. దీనికి కొన్నాళ్ల కిందటే కేంద్రం ఇటు న్యాయస్థానం కూడా తేల్చి చెప్పాయి. కేంద్రం కల్పించిన ఈ డబ్ల్యూఎస్ కోటా 10 శాతంలో ఎవరు ఎలా అయినా చేసుకోవచ్చని పేర్కొన్నాయి.దీంతో ఈ డబ్ల్యూ ఎస్ కోటా విషయంలో రాష్ట్రాలకే ఇష్టాన్ని వదిలేసినట్టు అయింది. ఇక ఇప్పటికే ఏపీలో గత చంద్రబాబు ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్లు కాపులకు కేటాయించింది. అయితే.. కేంద్రం అనుమతించకపోవడం.. కేసులు పడడంతో అది అమలు కాలేదు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దీనిని అసలు పక్కన పడేసింది. అయితే.. ఇప్పుడు మరోసారి మాజీ ఎంపీ హరిరామజోగయ్య .. దీనిపై న్యాయ పోరాటానికి దిగారు.ఇది అనేక చిక్కులతో ఉన్నదున.. ఈ పిటిషన్లు ఇప్పటికిప్పుడు.. నిర్ణయం వెలువడే పరిస్థితి లేదు. ఎందుకంటే.. దీనిలు లేదా.. ఇతర అగ్రవర్ణాల వారు కూడా.. ఈ పిటిషన్లైఫైల్ అయితే.. విచారణ సహా.. రిజర్వేషన్ ప్రక్రియ మొత్తం.. తేలేందుకు కొన్నేళ్లు పడుతుంది. అయితే.. ఈ వ్యవహారంలో కీలక మైన అంశం.. ఎన్నికలకుముందు ఇది ఏమేరకు ప్రభావితం చూపుతుందనేదే! ఇప్పటి వరకు చూసుకుంటే.. గత ప్రభుత్వంలో తాము 5శాతం కల్పించామని టీడీపీ చెప్పుకోలేక పోతోంది.ఎందుకంటే.. చేసింది మంచి పనే అయినప్పటికీ.. కేవలం సమాజంలో కాపులు మాత్రమే పేదలుగా లేరనేది.. ఇతర అగ్రవర్ణాలైన రెడ్డి బ్రాహ్మణ కమ్మ ముస్లిం వంటివారి వాదనగా ఉంది. సో.. వీరి ఓట్లు తమకు దక్కకుండా పోయే ప్రమాదం ఉందని చేసింది కూడా చెప్పుకోలేక పోతున్న పరిస్థితి. ఇక వైసీపీ ఎలానూ మౌనంగానే ఉండనుంది. ఇక మిగిలింది.. జనసేన. తాము అధికారం లోకి వస్తే.. లేదా.. తమ మిత్ర పక్ష అధికారంలోకివస్తే.. మేం 5 శాతం ఇస్తిస్తాం అని.. ఆ పార్టీ కూడా చెప్పడం లేదు. వెరసి మొత్తంగా.. రిజర్వేషన్ అంశం టికెట్పులో తుపాను మాదిరిగా తేలి పోవడం ఖాయమని అంటున్నారు.

యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన భూప్రకంనలు

న్యూఢిల్లీ: తుర్కియే.. సిరియాల్లో ఇటీవల చోటుచేసుకున్న వరుస భూకంపాలు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భూకంపాలు అతి ఎక్కువ వచ్చే ప్రాంతాల్లో తుర్కియే.. సిరియాలు ఉన్నాయి. గతంలోనూ ఈ దేశాలు భూకంపాల కారణంగా ఎంతో నష్టాన్ని చవిచూశాయి. వరుస భూకంపాలతో ఆయా ప్రాంతాల్లో భారీ భవంతులన్నీ పేకమేడల్లా కుప్పకూలాయి. దీనికితోడు తరుచూ భూప్రకంనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో భూకంప బాధితులకు అందించే సాయంలో పలు ఆటంకాలు జరిగాయి. మరోవైపు భూకంపం కారణంగా రోడ్లన్నీ పూర్తిగా ధ్వంస మయ్యాయి. విద్యుత్ వ్యవస్థ దెబ్బతింది. దీంతో శిథిలాల కింద ఇరుక్కుపోయిన బాధితులను ఆస్పత్రులకు తరలించాలన్న ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తుర్కియే.. సిరియాలో భూకంపాల కారణంగా ఇప్పటికే 15 వేలకు పైగా మృత్యువాత పడటం కోచనీయంగా మారింది. ఒక్క తుర్కియేలోనే 12వేల 391 మంది మృతిచెందగా సిరియాలో సుమారు మూడు వేల వరకు మృతి చెందినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు రెండు దేశాల్లో కలిపి 15వేల 383 మంది మృతిచెందగా వేలాది మంది క్షతగాత్రులుగ మారారు.మరోవైపు శిథిలాల తొలగింపు కొనసాగుతోంది. వీటి కింద లక్షలాది ప్రజలు చిక్కుకున్నారు. వీరిని బయటికి తీసేందుకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయి.

ఈక్రమంలోనే మృతుల సంఖ్య పైతం భారీగా పెరిగే అవకాశం కన్పిస్తోంది. రోజులు గడుస్తున్న కొద్ది ఈ సంఖ్య మరింత పెరిగేలా కన్పించడంతో అందోళనలు వ్యక్తమవుతున్నాయి. తుర్కియేలో సోమవారం నాటి భూకంపాల కారణంగా ఆ దేశంలోని పది ప్రావిన్స్ లు నామరూపాల్లేకుండా పోయాయి. ఒక్కో భవనం కింద సుమారు 400 నుంచి 500 వరకు చిక్కుకుపోయారు. అయితే వీరిని కాపాడేందుకు కనీసం 10 మంది సహాయ సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడం.. శిథిలాలను తొలగించే పరికరాలు.. యంత్రాలు సైతం లేకపోవడంతో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈక్రమంలోనే భూకంప ప్రభావిత ప్రాంతాలను ఆయన సందర్శించారు. భూకంప బాధితుల కోసం ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను సందర్శించి మాట్లాడారు. సహాయ చర్యల్లో లోపాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే ఈ ఘోర విపత్తును ముందుగా ఊహించినా సిద్ధపడటం సాధ్యం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉందో మన కళ్లే ముందే కన్పిస్తుందని ఇలాంటి విపత్తును ముందుగా సిద్ధపడటం ఎవరికీ సాధ్యం కాదని తెలిపారు.కాగా తుర్కియే ప్రభుత్వంపై విమర్శలు వస్తున్న నేపథ్యంలోనే ఆ దేశ రాజధాని అంకారా సహా పలు నగరాల్లో ట్విటర్ పై ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. తుర్కిష్ మొబైల్ నెట్ వర్క్ లో ట్విట్టర్ పని చేయడం లేదని నెట్ బాక్స్ అనే వెబ్ మానిటరింగ్ సంస్థ వెల్లడించింది. అయితే అసత్య ప్రచారాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు భూకంపాల్లో సర్వం కోల్పోయిన బాధితులు రోడ్డున పడ్డారు. గడ్డకట్టే చలిలో వారంతా తాత్కాలిక శిబిరాల్లో తల దాచుకోవడం ప్రతి ఒక్కరిని కలిచివేస్తోంది. గత సోమవారం తెల్లవారుజామున తుర్కియేలో 7.8 తీవ్రతతో భారీ భూకంప రావడంతో భారీగా ప్రాణ నష్టం.. ఆస్తి నష్టం వాటిల్లిన సంగతి తెల్సిందే.

హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లు అమర్చాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వాహనాలకు హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లు అమర్చుకోవాలని జిల్లా రవాణాశాఖాధికారి సి. మల్లిఖార్జున రెడ్డి అన్నారు. 2013 సంవత్సరం తర్వాత రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు విధిగా "హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లు" ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు కేంద్ర రవాణ మంత్రిత్వశాఖ, రాష్ట్ర రవాణాశాఖ కమీషనరు ఉత్తర్వుల జారీ చేశారని గురు వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. వాహన యజమానులు, వాహన డీలర్లు, ఫైనాన్సియర్లు వాహనం నంబరు ప్లేటు పొందుటకు ముందస్తుగా "ఈ-ప్రగతి" వెబ్ పోర్టల్ ను (https://aprtacitizen.epragathi.org/#!/Hsrpbookingslot) ఉపయోగించి, వాహన రిజిస్ట్రేషను సంఖ్యను నమోదు చేసి, అమర్చుటకు అనుకూలమైన తేదీని, నంబరు ప్లేట్లు అమర్చు రవాణాశాఖ కార్యాలయం వద్దనా లేక ఇంటివద్దనా అనే విషయాలను పొందువరచట వచ్చిన ఆయన వివరించారు. సంబంధిత అంశాలకు నిర్దేశిత రుసుము చెల్లించాలని ఆయన చెప్పారు. ఎంపిక చేసుకున్న తేదీ నాటికి " హై సెక్యూరిటీ నంబరు ప్లేట్లు" తయారుచేసి, బిగింపుకు సిద్ధంగా ఉన్నట్లు చరవాణికి సందేశం వస్తుందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టరు ఆదేశానుసారం జిల్లాలో 2013 సంవత్సరం తరువాత రిజస్టర్ అయిన ప్రతి వాహనదారుడు తమ వాహనాలకు ఈ నెల 25వ తేదిలోగా హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ ను అమర్చుకోవాలని ఆయన అన్నారు. హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ పై రవాణా శాఖ తనిఖీలు నిర్వహించి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలకు అపరాధ రుసుం విధించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాత్రి పూట వాహనాలను నడుపుటకు అనువుగా ట్రాన్స్ఫోర్డ్ వాహన యజమానులు అందరూ విధిగా రి ఫ్లెక్టర్ టేప్ లను (REFLECTOR TAPES) అతికించాలని ఆయన చెప్పారు.

ధాన్యం కొనుగోలు గడువును పెంచాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఖరీఫ్ ధాన్యం సేకరణ ఈనెల 25 నాటికి సమస్య పరిష్కారం కాకపోతే పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిర వధిక నిరసన కార్యక్రమాలకు అనుమతి మంజూరు చేయాలని కార్మిక సంఘం అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జిల్లా మెమొరాండం జిల్లా సంయుక్త కలెక్టర్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మేనేజర్ వారికి ఇవ్వడం జరిగిందన్నారు. 2022-23 సంవత్సర ఖరీఫ్ ధాన్యం సేకరణలో ప్రభుత్వ నిర్లిప్తత కాలయాపనను నిరసిస్తూ రైతు వద్ద ఉన్న మొత్తం ధాన్యానంతటినీ సేకరణ చేయాలని, ధాన్యం సేకరణ గడువును మార్చి నెలవరకు పెంచాలని కోరుతున్నాం. తక్షణమే రైతులనుండి ధాన్య సేకరణ ప్రక్రియను పునః ప్రారంభించాలని లేకుంటే ప్రభత్వంపై ఒత్తిడి తేవడానికి ఈనెల 25వ తారీఖునుండి జిల్లా కేంద్రంలో రైతులతో చేపట్టే నిరంతర అందోళన కార్యక్రమంనకు అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసుకుంటున్నామన్నారు.. జిల్లా వ్యసాయశాఖ వారు విడుదల చేసిన వివరాల ప్రకారం రైతుల వద్ద వివిధరూపాలలో సుమారు లక్షటన్నుల ధాన్యం అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నా గత 20 రోజులుగా ధాన్యసేకరణ ప్రక్రియ సజావుగా జరగలేదు సరికదా ధాన్యం సేకరణ టార్గెట్ పూర్తయిందని, అధికారులు తెలుపుతుండడం మరియు ధాన్యసేకరణ గడువు ఫిబ్రవరి 15తో ముగుస్తుందని చెపుతున్న మాటలు రైతులను తీవ్ర అందోళనకు గురి చేస్తున్నాయని తెలిపారు.. పండగ ముందునుంచి నూర్పులు చేసిన ధాన్యం బస్తాలతో నెట్టికట్టి పంట పొలాల్లోని, కల్లాలలోను పందికొక్కులు, పందులు తింటుండగా ఆ బస్తాలు పొటికి పోయి రైతు ఇబ్బందులు పడుతున్నరన్నారు. మరోపక్క అపరాల పంట మధ్యలో, పాలకొండ, వీరఘట్టాల, జియ్యమ్మ వలస, సీతానగరం మండలాలలో పరికప్పులు ఉన్నాయి. సెనర, మినుమలు పంట తీతలు ఫిబ్రవరి నెల వరకు ఉంటాయన్నారు. రైతులలో సుమారు 31వేల టన్నులు పొలాలలోనే ఉన్నాయి. కావునధాన్యంసేకరణ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించాలని కోరుచున్నాము.ప్రభుత్వ చర్యలు ధాన్యం రైతును ఆదుకొనేటట్లులేవు. ఎందుకంటే ఈక్రాపు నమోదు ద్వారా జిల్లాలో సాగు విస్తీర్ణం తమవద్ద ఉంది. వరి పంట ఉత్పత్తి గణాంకాలు వివరాలు మీవద్ద నిక్షిప్తమైఉండగా,నేటికీ రైతులవద్ద సేకరించిన ధాన్యం ఎంత, ఇంకా రైతువద్ద ఉన్న ధాన్యం ఎంతన్న అంశాలు స్పష్టంగా ఉంటున్నప్పటికీ మాటిమాటికి ధాన్యం బస్తాల వద్ద, వరికుప్పల వద్ద రైతులనుఉంచి ఫొటోలు తీసి అప్లోడ్ చేయమనడం, ధాన్యంనిల్వలను నిర్ధారణ చేసుకోవడానికి కమిటీల వేయడం వంటి చర్యలు ధాన్యసేకరణలో కాలయాపన తప్ప మరొకటికాదు. పై చర్యలవలన గ్రామాలలో దళారులు, మిల్లర్లు, కారుచౌకగా రైతునుండి ధాన్యం కొనుగోలుకు దోహదపడుతూ ప్రభుత్వ మద్దతు ధర రైతు పొందలేని పరిస్థితికి కారణాలు అవుతున్నాయి. కనుక ఇప్పటికైన ధాన్యం సేకరణ ప్రక్రియ పున: ప్రారంభించాలని లేదంటే ప్రభుత్వంపైఒత్తిడికి రైతుచేసే జిల్లా కేంద్రంలో జరిపే నిరసన కార్యక్రమాలకు అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెలమల సత్యనారాయణ, బుడితి, జగన్నాథం నాయుడు, బురిడీ సత్యం నాయుడు పువ్వుల సత్యమనాయుడు, వెలగాడ శ్రీనివాసరావు,మజ్జి రమణ, బుడితి శంకర్రావు బుడితి వెంకటరమణ, తోట లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గల 410 కళాశాలాల విద్యార్థులు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ సెలక్షన్స్ ఫిబ్రవరి 7,8 తారీకులలో డి ఎస్ ఏ, కాకినాడ నందు సూర్యరాయ డిగ్రీ కళాశాల మహమ్మద్ చాంద్ భాష పిఠాపురం యాజమాన్యం వారు ఎంతో పారదర్శకంగ ఘనంగా నిర్వహించారు.

ఈ క్రీడల పూటీలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గల 410 కళాశాలాల విద్యార్థులు పాల్గొన్నారు. దానిలోంచి 20 మంది బృందం సభ్యులను యెన్నుకునటం జరిగింది. వాసవి క్లబ్ సర్వపరం వారు స్పాన్సర్‌గా ఉన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ కె వి ఆర్ మూర్తి హాజరై ఎంపిక చేసిన టీమ్ క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీ అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆయన హామీని ఇచ్చారు, క్లబ్ నిర్వహించు వివిధ కార్యక్రమములు గురించి వివరించారు.

ఈ సందర్భంగా సూర్యరాయ డిగ్రీ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీషు హెచ్ ఓ డి రూటీ జన మాట్లాడుతూ ఇటువంటి మంచి విద్యావేత్త మరియు నిర్వాహకుడు జన జి.వి.ఆర్ ప్రసాద రాజు గారి లాంటి వారు మన వైస్ ఛాన్సలర్ (%ఎజ%) లు గా రాష్ట్ర ప్రభుత్వం నియమించటం మన అదృష్టం అని అన్నారు.

ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కె.వి.ఆర్ ప్రసాద రాజు, ఆదిత్య కళాశాల డైరెక్టర్ ఎన్. సుగుణ, ఆదికవి నన్నయ స్పోర్ట్స్ బోర్డు సభ్యుడు మహమ్మద్ హబీబ్ బాషా, వాసవి ప్రెసిడెంట్ కె వీ ఆర్ మూర్తి, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ జలగం ప్రత్యూష, సూర్యరాయ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారులు తప్పకుండా ఈ-కేవైసీ చేయించుకోవాలి

విజయనగరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు పింఛనుదారులందరూ తప్పకుండా లైఫ్ సర్టిఫికేట్లు సమర్పించాలని, ఈ-కేవైసీ చేయించుకోవాలని జిల్లా ఖజానా అధికారి ఆర్.ఎన్. కుమార్ తెలిపారు. హెల్త్ యాప్ సాయంతో సంబంధిత పింఛనుదారుడు తన సీఎఫ్ఎంఎస్ ఐడీకి ఈ-కేవైసీ చేయించుకొని సంబంధిత వివరాలను ఉప ఖజానా అధికారికి ఆన్‌లైన్లో సమర్పించాలని సూచించారు.

ఈ ప్రక్రియలో తన ఆధార్ నెంబర్‌కు లింకైనా మొబైల్ నెంబర్లను మాత్రమే వినియోగించాలని, లేని పక్షంలో ఆధార్‌కు మొబైల్ నెంబర్ను లింకు చేయించుకోవాలని పేర్కొన్నారు. అలాగే జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా గానీ, హెచ్.సి.ఎం. పెన్షన్ లాగిన్ ద్వారా గానీ ఫిబ్రవరి నెలాఖరు లోగా లైఫ్ సర్టిఫికేట్లను సమర్పించాలని పేర్కొంటూ జిల్లా ఖజానా అధికారి ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

రాజీ పడండి కష్టాలనుండి బయట పడండి

విజయనగరం: బయట పడాలంటే కక్షిదారులకు సరియైన మార్గం జాతీయ లోక్ అదాలత్ కేసులను రాజి చేసుకుంటే కష్టాలనుండి బయట పడవచ్చునని ఫిబ్రవరి, 11 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులందరు వినియోగించు కోవాలని రాజియే రాజ మార్గమని రాజి మార్గాన్ని కక్షిదారులందరు అనుసరించాలని రాజి మార్గంద్వారా కోర్టు లలో కేసులని పరిష్కరించుకోవాలని కేసులను రాజి చేసుకొని రాజ మార్గాన్ని ఎంచుకోవాలని బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి గారు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు పేర్కొనిరి తేదీ : 11-02-2023 వ తేదీన విజయనగరం మరియు పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాలలో జరుగ బోయే జాతీయ లోక్ అదాలత్ లో పలు సివిల్ మరియు రాజి పడదగిన క్రిమినల్ కేసులను మరియు మోటార్ ప్రమాద భీమా కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, ఎక్సయిజ్ కేసులు మనీ కేసులు చెక్కు బౌన్స్ కేసులను పరిష్కరించబడును ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, బొబ్బిలి, సాలూరు, శృంగవరపుకోట, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, కురుపాం, కోర్టు లలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి తెలియజేశారు.

గర్భిణీలకు పూర్తి స్థాయిలో ఆరోగ్య పరీక్షలు జరిపించాలి

పార్వతీపురం/బలిజిపేట, (విశాఖ సమాచారమ్): గర్భిణీ లకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షల కోసం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులో ప్రతి నెలా నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో (పి ఎమ్ ఎస్ ఎం ఎ) గర్భిణీలందరికి పూర్తి స్థాయిలో ఆరోగ్య పరీక్షలు జరిగేలా చూడాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన ఆరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది నిర్వహించిన పి ఎమ్ ఎస్ ఎం ఎ కార్యక్రమాన్ని పరిశీలించారు . ఆరోగ్య తనిఖీలను , రక్త పరీక్షలను మరియు ఆ వివరాలను నమోదు చేసే మాతా శిశు సంరక్షణ కార్యలను పరిశీలించారు. హై రిస్క్ గర్భిణీ లను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని, డెలివరీ తేదీకి ముందు గానే ఆసుపత్రిలో లేదా ట్యాగింగ్ చేసిన రిఫర్ ఆసుపత్రిలో చేర్చాలని , గర్భిణీల పథకాల జమకు చెందిన బ్యాంకు ఖాతా ,ఆధార్ లింక్ సరి చూసి సమస్య లేకుండా చూడాలని సూచించారు.తదుపరి గర్భిణీల ఆరోగ్యం పై ,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా రక్తహీనత ను నివారించడానికి ఇస్తున్న ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు , ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు మరియు అంగన్వాడీ కేంద్రం లో పౌష్టికాహారం ఎంతగానో దోహద పడతాయని వీటిని వినియోగించుకోవాలని , క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని , ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చిన వెంటనే తెలియజేయాలని , కాన్పుల మధ్య ఎడం పాటించాలని అందుకు వైద్య సిబ్బంది సూచించిన పిపిలియుసిడి , అంతర పద్ధతులను వినియోగించాలని మొదలగు అంశాలపై డాక్టర్. జగన్మోహన్ వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి. శశిధర్ , సూపర్ వైజర్ సత్యవతి , వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వెట్టి చాకిరి నిర్మూలనపై గోడ పత్రిక ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 9వ తేదిన వెట్టి చాకిరి నిర్మూలన దినం గా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఉదయం కలక్టరేట్ ఆవరణలో కలక్టర్ మరియు జిల్లా ట్రాన్స్ పోర్ట్ చైర్మన్ డా.ఏ.మల్లికార్జున వెట్టి చాకిరి నిర్మూలన పై గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ ఎమ్.నునీత, సహాయక కార్మిక కమీషనర్ మోహన లక్ష్మి, సహాయ కార్మిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువులనే వాడండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ వస్తువులనే వాడాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. ఆమె విశాఖపట్నం పూర్ణా మార్కెట్ వద్ద క్యూ ఆర్ బజారును కమిషనర్ పి రాజా బాబు, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యావరణం లో ఎన్నో మార్పులు తీసుకువచ్చేందుకు విశేష కృషి చేస్తున్నారని త్వరలో విశాఖ నగరాన్ని పరిపాలన రాజధానిగా చేయబోతున్న సందర్భంగా విశాఖ నగరం ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని గత సంవత్సరం జూన్ 5వ తేదీ నుండి నిషేధిత ప్లాస్టిక్ పై ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతుందని నగరంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉన్నందున దానిని అపడానికి ప్రత్యామ్నాయం వస్తువులను మనం అందించగలిగితే నగరంలో ప్లాస్టిక్ కవర్ అనేది కనబడదని, మార్కెట్లో అతి పెద్ద మార్కెట్ అయినా పూర్ణా మార్కెట్లో 90 రోజులలో భూమిలో సునాయాసంగా కరిగే కవర్లను, రెడాక్స్ ల్యాప్స్, విశాఖపట్నం వారిచే స్టాల్ ను ఏర్పాటు చేయడమే జరిగిందని త్వరలో జగదాంబ, ఎంవిపి కాలనీ, వేపగుంట, కొమ్మాది, కంచరపాలెం, గాజువాక, అనకాపల్లి, భీమిలి తదితర ప్రాంతాల్లో ఈ స్టాల్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని వలన చాలా వరకు నిషేధిత ప్లాస్టిక్ ను అరికట్టడంతో పాటు విశాఖ నగరం మంచి నగరంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉందని తెలిపారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ విశాఖ ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడమే ప్రధమ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఇక్కడ ప్రజలలో ప్లాస్టిక్ పై పూర్తి అవగాహన ఉందని ప్లాస్టిక్ నియంత్రణలో విశాఖ నగరం వైపు దేశమంతా చూస్తుందని పేర్కొన్నారు. రోజుకు పది టన్నులు ప్లాస్టిక్ ఉత్పత్తి అయ్యేదని నేడు మూడు టన్నులు లభ్యమవుతుందని దీనిలో ప్లాస్టిక్ వలన మానవ మనుగడకే కాకుండా జల జీవరాసులకు పెద్ద ప్రమాదం వాటిల్లుతుందని అందుకు ప్రత్యామ్నాయ వస్తువులనే వాడాలన్నారు. దాని వలన మనం మంచి ఫలితాలను సాధించ గలిగామని అందుకు ప్రత్యామ్నాయ వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉంచగలిగితే త్వరలోనే విశాఖ నగరం ప్లాస్టిక్ ఫ్రీ సిటిగా అవుతుందని అందుకు నగర ప్రజలు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, శానిటరి సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ధాన్యం కొనేశామంటున్నారు గ్రామాల్లో లేవంటున్నారు,ఇవి ధాన్యం కావా?

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిఎం వలస, మండలం పెద్ద తుంబలి గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు ధాన్యాన్ని పరిశీలన చేశారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్ల సభ్యులు కొల్లు గంగు నాయుడు మాట్లాడుతూ జిల్లా అధికారులు జిల్లాలో 95% ధాన్యం కొనుగోలు చేశామని ఐదు శాతం మాత్రమే గ్రామాల్లో ధాన్యం ఉన్నాయని. అంటున్నారని ఇవి ధాన్యం కాదా? అని ప్రశ్నించారు ఒక్క పెద్ద తుంబలే కాకుండా జిఎంవలస మండలంలో సుమారు 7 టన్నుల ధాన్యం కల్లాల్లో నిల్వ ఉన్నాయని అన్నారు .పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారు లక్ష టన్నుల వరకు ధాన్యం నిలవ ఉంటాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ప్రభుత్వ నిబంధనలు పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదని మోడీ చేసిన వ్యవసాయ చట్టాలను జగన్మోహన్ రెడ్డి అడ్డదారిలో ధాన్యం కొనుగోలు చేయకుండా ఇతర పంటలకు మద్దతు ధరలు ఇవ్వకుండా వ్యవసాయం చేయడానికి విసుగు చెందే విధంగా రైతాంగాన్ని ఇబ్బందులు కుగురి చేస్తున్నారని అన్నారు ధాన్యం కొనుగోలు నిలిపివేయడం వల్ల రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అటువంటి బేరసారాలు జరుగుతున్నాయని ఇలా వారాల తరబడి పొక్యూర్ మెంట్ ఇవ్వకుండా తాత్సారం చేస్తూ రైతులు ఎంతో కొంత అమ్ముకునే విధంగా ప్రభుత్వము అధికారులు వ్యవహరిస్తున్నారని. ఇది సరైన పద్ధతి కాదని అన్నారు రైతులు ఇప్పటికి కూడా పరిచేలు పొలాల్లో నుండి తేకుండా నూర్పు చేయకుండా ఉన్నారని ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రభుత్వం స్పందించి ఎటువంటి షరతులు లేకుండా కనీసం ప్రభుత్వం చెప్పే విధంగా కనీసం ఈ - క్రాప్ చేసిన ధాన్యాన్ని అయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే రానున్న కాలంలో రైతుల ఆచేశాన్ని ప్రభుత్వం చూడాల్సి వస్తుందని అది ప్రభుత్వానికి వైయస్సార్ పార్టీకి నష్టమని హెచ్చరించారు ఇప్పటికైనా వెంటనే ప్రొక్యూర్మెంట్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గరుగుబిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యవసాయం ఉపాధికి బడ్జెట్లో నిధులు పెంచాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వ్యవసాయం ఉపాధికి బడ్జెట్లో నిధులు పెంచాలని కేంద్ర కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలకు అల్ ఇండియా ప్రజా సంఘాల పిలుపులో భాగంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పార్వతీపురం పోస్ట్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ కేంద్రంలో 2023 - 24 సంవత్సరం లో ప్రతిపాదించిన బడ్జెట్లో పేద ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నదని ,రైతులకు వ్యతిరేకంగా ఉన్నదని ఆరోపించారు. బడ్జెట్లో వ్యవసాయానికి భారీగా నిధులు తగ్గించారని ఉపాధి పథకానికి గత సంవత్సరం 89 వేల కోట్ల రూపాయల కేటాయిస్తే ఈ సంవత్సరం 60 వేల కోట్ల రూపాయల కేటాయించడం దుర్మార్గమని, అలాగే పెరుగరపరాలకు ఆహార సబ్సిడీకి భారీగా సుమారు 90 వేల కోట్ల రూపాయలు నిధులు తగ్గించారని అన్నారు విద్యా, వైద్య రంగానికి నిధులు తగ్గించి కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలమైన బడ్జెట్ తీసుకువచ్చారని పేదలపై పరోక్ష పన్నుల భారం పెంచారని కార్పొరేట్ పనులు తగ్గించారని అన్నారు ఈ బడ్జెట్టు ప్రజలంతా వ్యతిరేకించాలని కోరారు బడ్జెట్టో ఉపాదా మీ పథకానికి రెండు లక్షల 25 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని విద్యా, ఉపాధి ఆహార భద్రతకు సబ్సిడీ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మనాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరా, సి ఐ టి యు జిల్లా ట్రెజరర్ గొర్లి వెంకట రమణ ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కరణం రవీంద్ర,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాలమెట్ట రాము తదితరులు పాల్గొన్నారు

శాసనమండలి ఎన్నికల షెడ్యూలు విడుదల

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): శాసనమండలి ఎన్నికల షెడ్యూలు విడుదల చేసినందున ఎన్నికల కోడ్ కఠినంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రచారంలో ఉద్యోగులు పాల్గొనరాదని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టుటకు ప్రయత్నించకూడదని తెలిపారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శాసనమండలి, స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లాకలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,రిటర్నింగు అధికారులు, సహాయ రిటర్నింగు అధికారులు మరియు ఎన్నికల రిటర్నింగు అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, ఓటర్ల జాబితా తయారీ, చేర్పులు, డూప్లికేట్ మరియు అనర్హుల తొలగింపు, ఎన్నికల ఏర్పాట్లు, పోలింగు అధికారులు, సిబ్బంది నియామకం, పోలింగు కేంద్రాల ఏర్పాటు, సిబ్బందికి పోలింగుపై శిక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ గూర్చి తెలియజేసారు. శాసనమండలి ఎన్నికలకు 24 పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేసామని, అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు, పోలీసు బందోబస్తుకు ప్రణాళిక తయారు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లారెవిన్యూ అధికారి జె.వెంకటరావు, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి ఆర్. ఉమామహేశ్వరరావు, ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు డి.రవి హాజరైనారు.

ఎన్ఎస్ఈ మాజీ సీఈఓ చిత్ర రామకృష్ణకు హైకోర్టులో ఊరట

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ) మాజీ సీఈఓ చిత్ర రామకృష్ణకు ఢిల్లీ హైకోర్టులో తాజాగా ఊరట లభించింది. చట్టవిరుద్ధంగా ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడిన కేసుకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఆమెకు గురువారం బెయిల్ మంజూరైంది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో చిత్ర రామకృష్ణకు గతంలోనే బెయిల్ మంజూరైన విషయం తెలిసిందే.

కాగా.. మనీ లాండరింగ్ నిరోధక చట్టంలో ప్రస్తావించిన ఆరోపణలేవీ ఈడీ తనపై చేయలేదని చిత్ర తన బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే.. ఈ కుట్రలో ప్రధాన సూత్రధారి అయిన చిత్రకు బెయిల్ మంజూరు చేయకూడదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వాదించింది.

ఎన్ఎస్ఈ కోలొకేషన్ కుంభకోణం కేసులో చిత్ర రామకృష్ణను తొలుత సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గతేడాది సెప్టెంబర్‌లో ఆమెకు బెయిల్ మంజూరైంది. ఇక ఫోన్‌ట్యాపింగ్ కేసుకు సంబంధించి చిత్రను ఈడీ గతేడాది జులైలో అరెస్ట్ చేసింది. ఈడీ ఆరోపణల ప్రకారం.. 2009 నుంచి 2017 మధ్య కాలంలో ఎన్ఎస్ఈ ఉద్యోగుల ఫోన్ల ట్యాపింగ్ జరిగింది. దీని వెనుక చిత్ర రామకృష్ణతో పాటూ మాజీ ఎన్ఎస్ఈ సీఈఓ రవి నారాయణ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రవి వారణాసి, హెచ్(ప్రెమిసెస్) మహేశ్ హల్దిపూర్ మరికొందరు ఉన్నారు. వీరి సహకారంతో ఐసెక్ అనే సంస్థ ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎన్ఎస్ఈ ఉద్యోగులపై నిఘా పెట్టింది. భద్రతా పరమైన సమస్యలు గుర్తించేందుకంటూ వారిపై ఓ కన్నేసింది.

చిత్ర రామకృష్ణ 2009లో ఎన్ఎస్ఈ జాయింట్ ఎమ్‌డీగా నియమితులయ్యారు. 2013 ఏప్రిల్ 1 నుంచి 2016 డిసెంబర్ వరకూ సంస్థ ఎమ్‌డీ అండ్ సీఈఓగా పని చేశారు.

ఫ్లై ఓవర్ పై ప్రమాదాలను నివారించండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పట్టణ ఫ్లై ఓవర్ పై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ను జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీష్, జి. అజయ్ కుమార్ తదితరులు కలిసి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, నాటుసారా అమ్మకాలు, ఈవ్ టీజింగ్, గంజాయి అమ్మకాలు, ట్రాఫిక్ తదితర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ఫ్లై ఓవర్ పై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు మృత్యువాతపడుతున్నారన్నారు. బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారని, గత నెలలో కూడా ఒకరు మృతి చెందారన్నారు. అలాగే ప్రమాదాల మూలంగా పలువురు అంగవైకల్యంతో బాధపడుతున్నారన్నారు. తక్షణమే ఫ్లైఓవర్పై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, జిల్లాలో నాటుసారా అమ్మకాలు, కళాశాలలు, పాఠశాలలు, కాంప్లెక్స్ వద్ద ఈవ్ టీజింగ్, గంజాయి విక్రయాలు తదితర వాటిపై చర్యలు చేపట్టాలని కోరారు. రానున్న వేసవిలో రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని, దీనికి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు ముఖ్యంగా ఆటోలు, యువత అధిక స్పీడ్ వలన, మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలో హెల్మెట్ వాడకం తప్పనిసరి చేయాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ఘనంగా మరిడిమాంబ అమ్మవారి సారి ఊరేగింపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలోని విజయరామరాజుపేటలో శ్రీ మరిడిమంబ అమ్మవారి ఆలయం 7 వార్షికోత్సవ సందర్భంగా గురువారం అమ్మవారి సారి ఊరేగింపు అత్యంత ఘనంగా జరిగింది. విజయరామరాజుపేట చుట్టుపక్కల ఏధులు నుండి మహిళలు ఊరేగింపుగావివిధ రకాల పిండి వంటలు, స్వీట్లు తయారుచేసి ఊరేగించి ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు.. గ్రామ కమిటీ చైర్మన్ అళ్ల శివరామ సత్యనారాయణ, కార్యదర్శి పలకారాము, ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, ట్రెజరర్ పిట్టబుద్ధేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హార్ట్ వాల్వ్స్‌కి సమస్య వస్తే ఈ లక్షణాలే ఉంటాయి



మానవ గుండెలో నాలుగు కవాటాలు ఉంటాయి. వీటినే వాల్వ్ అంటారు. వాటినే ద్విపత్ర, త్రిపత్ర, మహాధమని, పుపుస ధమనులు. వీటికి అప్పుడప్పుగు సమస్యలు వస్తాయి. ఈ కారణంగా గుండెపై ఎఫెక్ట్ పడుతుంది. దీనిని ముందుగానే గమనించి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే చాలా నష్టం జరుగుతుంది. కొన్నిసార్లు పుట్టిన పిల్లలకే ఈ వాల్వ్ సమస్యలు ఉంటాయి. వీటికి కారణాలు ఏంటి. తగ్గించేందుకు ఎలాంటి ట్రీట్‌మెంట్ తీసుకోవాలి.

వాల్వ్ నిర్మాణం.. వాల్వ్ అంటే.. గుండె కండరాల గది. ఇందులో మొత్తం 4 భాగాలు ఉంటాయి. వీటినే కవాటాలు(వాల్వ్) అంటారు. ఇందులో రక్తం ఒకదాని నుండి మరొకదానికి ప్రవహిస్తుంది. ఇదంతా కూడా శరీరానికి పంప్ అవుతుంది.రక్తం ఓ గది నుండి మరో గదిలోకి వెళ్లాలంటే కవాటల గుండా వెళ్లాలి. ఇలాంటి వాల్వ్ ఒక్కోసారి సరిగ్గా పనిచేయవు. దీనికి అనేక కారణాలు ఉంటాయి. వాల్వ్‌కి కొన్ని సమస్యలు వస్తాయి.

వాల్వ్‌కి వచ్చే సమస్యలు.. వాల్వ్‌కి ప్రధానంగా రెండు సమస్యలు వస్తాయి. అవే..స్టెనోసిస్(గట్టిబేష..ఈ రెండు సమస్యల కారణంగా వాల్వ్ సరిగ్గా పనిచేయవు. స్టెనోసిస్...రక్తప్రవాహాన్ని అడ్డుకోవడం, వాల్వ్ తెరుకోకపోవడాన్ని స్టెనోసిస్ అంటారు. రెగర్గిటేషన్..పూర్తిగా మూసి వేయలేకుండా... వెనుకకి లీక్ అవ్వడాన్ని రెగర్జిటషన్ అంటారు. ?

వాల్యులార్ హార్ట్ డిసీజ్... ఈ సమస్య వ్యక్తిలో వాల్వ్ స్టెనోసిస్, రెగ్యరిటేషన్ వల్ల వస్తుంది. వీటివల్లవాల్వ్‌పై ఎఫెక్ట్ పడుతుంది. అంతేకాకుండా, కవాటాలు సరిగ్గా పనిచేయకుండా చేసే ఇతర కారణాల వల్ల వస్తుంది.

కారణాలు.. రుమాటిక్ హార్ట్ సమస్యలు, వృద్ధాప్యం కారణంగా వచ్చే డీజెనరేటివ్ వాల్వ్ డిసీజ్, గుండెపోటు, డయాబెటిస్ మెల్లిటస్, హైపర్ టెన్షన్, రేడియేషన్ థెరపీ, పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు, పేస్ మేకర్స్ ప్రజెన్స్, ఆటో ఇమ్యూన్ డిసీజెస్.

కార్డిటిస్.. ఇలాంటి కారణాల వల్ల వాల్వ్ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. రుమాటిక్ హార్ట్ డిసీజ్(చిన్నతనంలో ఇన్ఫెక్షన్ కారణంగా గొంతునొప్పి, స్కిన్ ఇన్ఫెక్షన్) వల్ల వాల్వ్ సమస్య ఎక్కువగా వస్తుంది. దీని వల్ల గుండె కవాటాలకు నష్టం కలుగుతుంది. స్టెనోసిస్, రెగ్యర్జిటేషన్ సమస్యలు వస్తాయి. వీటితోపాటు వయస్సు పెరగడం వల్ల కూడా వాల్వ్ సమస్యలు రావడం సాధారణమైంది.

లక్షణాలు.. హార్ట్ వాల్వ్‌కి వచ్చినప్పుడు మొదట్లో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ, రాను రాను త్వరగా అలసిపోతారు, శ్వాస ఆడడం కష్టంగా ఉంటుంది. బలహీనంగా మారి పనులు చేయడానికి నీరసంగా ఉంటుంది. కొన్నిసార్లు గుండె దడగా కూడా ఉంటుంది.

సమస్య దూరమయ్యేందుకు.. ఈ వాల్వ్ సమస్యల్ని తగ్గించడమనేది ముందు తెలిసిన సమస్యల గురించి తెలుసుకుని వాటిని ముందు తగ్గించడంపై ఆధారపడి ఉంటుంది. చర్మ గొంతు సమస్యల్ని తగ్గించేందుకు చర్మ, దంత పరిశుభ్రతను పాటించడం మంచిదని డాక్టర్స్ చెబుతున్నారు. ఈ సమస్యలు వచ్చినప్పుడు ప్రారంభంలోనే చిల్డ్రన్ డాక్టర్‌ని కలిస్తే యాంటీ బయాటిక్స్ సూచిస్తారు. ఇక ఎవరికైనా రుమాటిక్ ఫీవర్ ఉంటే ఇంజెక్షన్ పెన్సిలిన్‌ని ప్రొఫెలాక్సిస్‌గా ఇస్తామని డాక్టర్ చెబుతున్నారు.

ఇంజెక్షన్ ఎలా పనిచేస్తుందంటే.. ఇంజెక్షన్ పనిచేయడం అనేది కార్డిటిస్ పెరగడం, వాల్వ్ దెబ్బతినడంపై ఆధారపడి ఉంటుంది. ఓ వ్యక్తికి రుమాటిక్ జ్వరం ఉండి కాటిస్ లేకపోతే, 5 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాలు వచ్చే వరకూ ఇంజెక్షన్ ఇస్తారు. అదే విధంగా కార్డిటిస్ ఉండి వాల్యులర్ దెబ్బతినకపోతే 10 నుంచి 21 ఏళ్ళ వారికి రోగనిరోధక ఇంజెక్షన్ ఇవ్వడం జరుగుతుంది.

ఇలా వయసుని బట్టి, వారికున్న సమస్యని బట్టి ట్రీట్‌మెంట్ ఉంటుంది.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే.. ఉప్పు తగ్గించడం, వర్కౌట్ చేయడం, బరువు మెంటెయిన్ చేయడం, పొగాకు, పొగాగ్రాగడాన్ని తగ్గించడం, ఆల్కహాల్ తగ్గించడం, ఒత్తిడి తగ్గించేందుకు యోగా, ధ్యానం చేయడం, సోషల్ మీడియాకి దూరంగా ఉండడం.

మొబైల్స్, గ్యాడ్జెట్స్‌ని తక్కువగా వాడడం వంటి జాగ్రత్తలతో ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్‌ని పాటించాలని చెబుతున్నారు.

వాల్వ్ సమస్య గుర్తించేందుకు..

గుండె కవాటాలకు వచ్చే సమస్యల్ని గుర్తించేందుకు రెగ్యులర్‌గా డాక్టర్‌ని సంప్రదించడం, టెస్ట్‌లు చేయించుకోవడం, ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించి సమస్య రాకుండా ట్రీట్‌మెంట్ తీసుకోవడం మంచిది.

కొలెస్ట్రాల్ కరిగించి, గుండెకు మేలు చేసే.. కూరగాయలు ఇవే..!

మన శరీరంలో గుండె ఎంత ముఖ్యమైన భాగమో.. మనందరికీ తెలుసు. శరీరం అంతటికీ రక్తాన్ని సరఫరా చేసే ముఖ్యమైన అవయవం. రక్తం ద్వారా శరీర భాగాలకు ఆక్సిజన్ అందిస్తుంది. శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు, ఆల్కహాల్, స్మోకింగ్, సరైన ఆహారం తీసుకోకపోవడం, చెడు ఆహార అలవాట్లు, హైపర్‌టెన్షన్, అధిక కొలెస్ట్రాల్ కారణంగా.. గుండె ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఈ కారణాలు వల్ల గుండె సమస్యలు, గుండె పోటు ముప్పు పెరుగుతుంది. ఈ కారకాలలో ప్రధానంగా చెప్పుకోవలసింది.. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు. హై కొలెస్ట్రాల్ గుండెపోటు, కరోనరీ హార్ట్ డిసీజ్‌ల ప్రమాదాన్ని పెంచుతుంది. మీ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి.. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. మన డైట్‌లో కొన్ని కూరగాయలు తరచుగా చేర్చుకుంటే.. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించుకోవచ్చని చెబుతున్నారు.

గుండె ఆరోగ్యాన్ని రక్షించేందుకు తాజా కూరగాయలు సహాయపడతాయి. కూరగాయల్లో గుండె హృదయనాళ వ్యవస్థ మెరుగ్గా పనిచేయడానికి సహాయపడే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ముఖ్య పోషకాలు మెండుగా ఉంటాయి. కూరగాయలలో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. ఇవి బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి. కూరగాయల్లో కొలెస్ట్రాల్ కరిగించే.. పెక్టిన్ అనే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది.

బ్రకోలీ.. బ్రకోలీలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కరిగించే అద్భుతమైన ఆహారం అని చెప్పొచ్చు. ఈ కూరగాయలో సల్ఫర్-రిచ్ సమ్మేళనం సల్ఫోరాఫేన్ మెండుగా ఉంటుంది. ఇది బ్రెగ్రిజర్డెడ్ స్థాయిలను తగ్గించస్తుంది. జీర్ణవ్యవస్థలో, బ్రోకలీలోని ఫైబర్ బైల్ యాసిడ్‌తో కలుస్తుంది. ఇది రక్తనాళాలో పేరుకున్న కొలెస్ట్రాల్‌ను బయటుకు పంపడాన్ని సులభతరం చేస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు తీసుకుంటే.. కడుపు నిండుగా ఉంటుంది. తద్వారా చిరుతిళ్లు, ఎక్కువగా ఆహారం తినకుండా ఉంటాం.

కాలే.. కాలేలో పొటాషియం, ఫైబర్, ఫోలేట్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. కాలే తరచుగా మన డైట్‌లో తీసుకుంటే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు కరిగి.. గుండె జబ్బులు ముప్పు తగ్గుతుంది. కాలేలో విటమిన్ ఏ, కె, బి6, సీ వంటి విటమిన్లతో పాటు.. లుటిన్ సమృద్ధిగా ఉంటుంది. లుటిన్ శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధిస్తుంది, బ్లెడ్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. మీ సలాడ్స్‌లో కాలే ఉండేలా చూసుకోండి.

కాలీఫ్లవర్.. ఇందులోని సల్ఫోరఫేన్ అనే యాంటీఆక్సిడెంట్ గుండె జబ్బులను నివారిస్తుందని వివిధ అధ్యయనాల్లో తేలింది. సల్ఫోరఫేన్ రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్యాలీఫ్లవర్‌లోని పోషకాలు రక్త నాళాలు బిరుసెక్కడం, రక్తపోటు లాంటి సమస్యలను నివారిస్తాయి. కాలిఫ్లవర్‌లో కొలెస్ట్రాల్ దాదాపుగా ఉండదు. కాలీఫ్లవర్‌లో ఫ్లాంట్ స్టెరాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన లిపిడ్. పేగులు కొలెస్ట్రాల్‌ను గ్రహించకుండా ఇది అపుతుంది.

ముల్లంగి.. ముల్లంగిలో ఆంథోసైనిన్ అధికంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిస్తుంది. మన సిరలు, ధమనులలో వాపును నివారిస్తుంది. ముల్లంగిలో కాల్షియం, పొటాషియం వంటి మినరల్స్‌తో పాటు.. యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి హైపర్‌టెన్షన్ తగ్గిస్తాయి, గుండె జబ్బులు నుంచి రక్షిస్తాయి. ముల్లంగిలో డైటరీ ఫైబర్ ఉంటుంది, ఇది హానికరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో గుండె సమస్యలు దూరంగా ఉంటాయి.

క్యారెట్.. క్యారెట్ మన డైట్‌లో తరచుగా తీసుకుంటే.. మన మన హృదయానికి ఎంతో మేలు జరుగుతుంది. క్యారెట్‌లోని బీటా-కెరోటిన్ మన శరీరంలో విటమిన్ ఏగా మారుతుంది. బీటా-కెరోటిన్ BCO1ని చురుకుగా ఉంచుతుంది. ఇది బ్లెడ్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గింది, గుండె జబ్బులను నివారిస్తుంది. క్యారెట్ తరచుగా తీసుకుంటే.. బైల్ యాసిడ్ విసర్జన, కొలెస్ట్రాల్ శోషణ, యాంటీఆక్సిడెంట్ స్థితిని మారుస్తుంది. క్యారెట్‌లో పెక్టిన్ రూపంలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. పెక్టిన్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది.

పొరపాటున కూడా గుడ్డుతో పాటు ఈ ఆహారాలు తినకండి!

మనం రోజూ ఆరోగ్యంగా ఉండటానికి ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మనం తినే ఆహారాలు మన శరీర ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. కాబట్టి సమతుల్య ఆరోగ్యానికి, వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవడానికి శరీరం ఆరోగ్యంగా ఉండటానికి సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మనం తినే కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లు కొన్ని సందర్భాల్లో అలసట, వికారం మరియు ప్రేగు సంబంధిత రుగ్మతలు వంటి నిరంతర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. సరైన ఆహారం మరియు సరైన సమయంలో తినడం చాలా ముఖ్యం. మనం రెగ్యులర్ గా తినే పోషకమైన ఆహారాలలో గుడ్లు ఒకటి.

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన ఆరోగ్య ఆహారాలలో గుడ్లు ఒకటి. గుడ్లు చాలా పోషకమైనవి మరియు పూర్తిగా తినవచ్చు. ఎందుకంటే గుడ్లలో ప్రోటీన్లు, విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. గుడ్లలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు అధికంగా ఉండే గుడ్లు కండరాలను బలోపేతం చేయడమే కాకుండా, గుండె పనితీరుకు తోడ్పడతాయి. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో ఎనర్జీ నిలవడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మరియు వివిధ రూపాల్లో తీసుకోవచ్చు.కానీ మీరు గుడ్లు సరిగ్గా తీసుకోకపోతే, అనేక సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి మీరు గుడ్లతో పాటు కొన్ని ఆహారాలను తినకుండా ఉండాలి. కొంతమంది మాంసాహారం, పాల ఉత్పత్తులు మరియు కెఫిన్ కలిగిన పానీయాలతో పాటు వాటిని తినడానికి ఇష్టపడతారు. కానీ గుడ్లు కొన్ని పదార్థాలతో తింటే విషదార్థంగా మారతాయి.

నిమ్మకాయ చాలా మంది ఆహారం రుచిని పెంచడానికి నిమ్మకాయను ఉపయోగిస్తారు. అయితే నిమ్మకాయను గుడ్డుతో కలిపి తీసుకుంటే హానికరం. గుడ్లు తినడానికి ఇష్టపడే వారు గుడ్లు తిన్న తర్వాత నిమ్మకాయ తీసుకోవడం జీర్ణక్రియకు సహాయపడుతుంది, కానీ ఈ పని అన్నలు చేయకూడదు. ఎందుకంటే ఇలా చేయడం వల్ల రక్తనాళాలు దెబ్బతిని గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది.

సోయా పాలు మొక్కల ఆధారిత ప్రోటీన్ యొక్క అద్భుతమైన మూలం. అప్పుతప్పి గుడ్డుతో కలిపి తినకూడదు. ఎందుకంటే ఈ 2 పదార్థాలను కలిపి తింటే శరీరంలో ప్రొటీన్లు వేగంగా పెరుగుతాయి. మీరు అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలతో బాధపడవచ్చు. కాబట్టి ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం మానేయాలి.

టీ గుడ్డును టీతో ఎప్పుడూ తినకూడదు. ఎందుకంటే ఇది అన్నలు ఫుడ్ కాంబినేషనే కాదు. ఈ ఫుడ్ కాంబినేషన్ ప్రపంచంలోనే అత్యుత్తమ కలయిక అయిన టీ మరియు గుడ్లు ఏ ఆహారం కంటే హానికరం. ఈ కలయిక మలబద్ధకం మరియు శరీర అవయవాలకు ఇతర తీవ్రమైన నష్టానికి దారితీస్తుంది. టీతో పాటు గుడ్లు తినడం వల్ల శరీరంలో ప్రొటీన్లు పెరుగుతాయి. కాబట్టి రెండింటినీ కలిపి తీసుకోవడం మానుకోండి.

చేప మరియు పనీర్ గుడ్లు చేపలతో తినకూడదు, ఎందుకంటే ఈ రెండింటి కలయిక అసహ్యకరమైన అలెర్జీ ప్రతిచర్యను కలిగిస్తుంది. చేపల మాదిరిగానే పనీర్‌తో కూడిన గుడ్లను తినడం వల్ల శరీరంలో అలర్జీలు మరియు ఇతర రుగ్మతలు వస్తాయి.

చక్కెర గుడ్లు తిన్న తర్వాత షుగర్ పుష్కి తింటారు. ఉదాహరణకు, చాలా మంది టీ లేదా కాఫీ తాగడానికి ఇష్టపడతారు. కానీ ఇది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. ఎందుకంటే రెండు పదార్థాలలో అమైనో ఆమ్లం విడుదలైంది మరియు ఇది మానవ శరీరానికి విషపూరితం అవుతుంది, రక్తంలో కణితులు ఏర్పడతాయి.

అరటిపండు గుడ్లు తిన్న తర్వాత అరటిపండు తినకూడదు. ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు గుడ్లు, అరటిపండ్లు కలిపి తింటే శరీరానికి హాని కలుగుతుంది. అలాగే గుడ్లు తిన్న తర్వాత మలబద్ధకం, గ్యాస్ ఏర్పడటం మరియు పేగు సమస్యలు వంటి అనేక కడుపు సంబంధిత సమస్యలకు కారణమవుతుంది.

మీ తలలో మొటిమలు ఉన్నాయా? మొటిమలు దురుదపెడుతున్నాయా? వాటికి కారణాలు, నివారణ ఇక్కడ తెలుసుకోండి

మొటిమలు అందాన్ని పాడుచేస్తాయి. సాధారణంగా ముఖ చర్మంలో మాత్రమే చూస్తుంటాము. కానీ కొందరికి తలలో కూడా మొటిమలు ఇబ్బంది పెడతాయి. అందుకు కారణం అడ్డుపడే హెయిర్ ఫోలికల్స్ నెత్తిమీద మొటిమలను (స్కాల్ప్ మొటిమలు) కలిగిస్తాయి. మీ జుట్టు కుదుళ్లు మీ చర్మం నుండి మీ జుట్టు పెరిగే కాలువలు. షాంపూ, హెయిర్ జెల్ లేదా హెయిర్‌స్ప్రే వంటి హెయిర్ ప్రొడక్ట్‌ల నిర్మాణం కారణంగా అవి అడ్డుపడవచ్చు. ఇంకా స్కాల్ప్ మొటిమలకు ప్రధాన కారణం పేలవమైన జుట్టు సంరక్షణ. ఇవే కాకుండా, తలలో మొటిమలు కనిపించడానికి మరికొన్ని కారణాలు కూడా ఉన్నాయి.

ఒక్కోసారి ఒకటి రెండు మొటిమలు మాత్రమే వచ్చి వాటి నుంచి వచ్చే చీము ఇతర ప్రాంతాలకు వ్యాపించి మరిన్ని మొటిమలకు దారి తీస్తుంది. ఇతర చోట్ల కనిపించే మొటిమల్లాగా, వెంట్రుకల కుదుళ్లు మరియు స్కాల్ప్ సెబమ్ అనే జిడ్డుతో నడప బడినప్పుడు మొటిమలు ఎక్కువగా కనిపిస్తాయి.

సెబమ్ అనేది స్కిన్ ఆయిల్, ఇది తలపై చర్మంలో తేమను నిర్వహించడానికి సహాయపడుతుంది. అలాగే హెయిర్ ఫోలిక్ల్స్ యొక్క రంధ్రాల లోపల బ్యాక్టీరియా మరియు ఫంగస్ దాడి చేస్తుంది, కణితులుగా మారుతుంది మరియు అలెర్జీ ప్రతిచర్యకు కారణమవుతుంది.దాంతో మొటిమలు ఏర్పడుతాయి..

స్కాల్ప్ మొటిమలకు కారణమయ్యే కొన్ని ముఖ్యమైన బ్యాక్టీరియా: ఫంగల్ ఇన్ఫెక్షన్, స్టెఫిలోకాకస్ ఎపిడెర్మిడిస్, స్టాప్కిలాకోకస్, డెమోడెక్స్ ఫోలిక్యులోరమ్

స్కాల్ప్ మొటిమలకు టాప్ 5 కారణాలు: తలను సరిగా శుభ్రపరుచుకోకపోవడం: వివిధ రకాల జుట్టు సంబంధిత సమస్యలకు దుమ్ము మరియు ధూళి ప్రాథమిక మూల కారణం. ఇది మొటిమలకు ప్రధాన కారణం.నెత్తి మీద చర్మం మురికిగా మరియు జిడ్డుగా ఉన్నప్పుడు, బ్యాక్టీరియా చేరి అవి మొటిమలను ఏర్పరుస్తాయి. సూక్ష్మక్రిములు మరియు బ్యాక్టీరియా మీ తలపై స్థిరపడకుండా నివారించడానికి, మీరు మీ జుట్టును క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవాలి మరియు తలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి. తలలో జిడ్డు ఎక్కువగా ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

హార్మోన్ల అసమతుల్యత హార్మోన్ల అసమతుల్యత కేవలం స్త్రీలలో కాదు, పురుషుల్లో కూడా ఉంటుంది. హార్మోన్ల అసమతుల్యత శరీర ఆరోగ్యంలో వివిధ అవాంఛనీయ మార్పులకు కారణమవుతుంది. అందులో మొటిమలు కూడా అవాంఛిత మార్పులలో ఒకటి కావచ్చు. హార్మోన్ల అసమతుల్యత కూడా ముఖంపై మొటిమలను కలిగిస్తుంది. ఈ పరిస్థితిని నివారించడానికి డెర్మటాలజిస్ట్ ను సంప్రదించడం మంచి పరిష్కారం.

పిసిఓఎస్ పిసిఒఎస్ అని పిలవబడే నీటి తిత్తులు స్త్రీల శరీరంలో హార్మోన్ల హెచ్చుతగ్గుల కారణంగా గర్భాశయంలో కనిపిస్తాయి. ఇది ఆండ్రోజెన్ స్థాయిలలో పెరుగుదలకు కారణమవుతుంది, ఇది సెబమ్ ఉత్పత్తి మరియు చమురు స్రావాన్ని పెంచుతుంది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా గర్భనిరోధక మాత్రలు ఉపయోగించడం వల్ల తలపై మొటిమలు ఏర్పడతాయి. ఎందుకంటే ఈ మాత్రలు ఆండ్రోజెనిక్ స్వభావం కలిగి ఉంటాయి.

ఫోలిక్యులిటిస్ ఫోలిక్యులిటిస్ అనేది ఏంపుల్స్ లా కనిపించే చర్మ సమస్య. కానీ మొటిమలు దురదను కలిగిస్తాయి మరియు ఇవి చూడటానికి చిన్న మచ్చలతో గుర్తులుగా కనిపిస్తుంది. ఈ పరిస్థితి ఫంగల్ మరియు బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల వల్ల వస్తుంది. షాంపూతో పాటు, జుట్టును ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల స్కాల్ప్‌పై బ్యాక్టీరియా స్థిరపడకుండా చేస్తుంది.

మురికిగా ఉండే తల తలను ఎప్పుడూ క్లీన్ గా ఉంచుకోవాలి. తలపై దుమ్ము, ధూళి పడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటుంటాలి. తలపై ఉండే మురికి మొటిమలు మరియు దురదను ప్రోత్సహిస్తుంది. కాబట్టి జుట్టును మంచి షాంపు లేదా కుంకుడుకాయ పెట్టె సరిగ్గా కడుక్కోవడం వల్ల మురికి చేరకుండా నివారించవచ్చని చర్మవ్యాధి నిపుణులు అంటున్నారు. అలాగే, డ్రై షాంపూలను ఉపయోగించడం మానేయడం మంచిది, ఎందుకంటే అవి తలలో సరిగా శుభ్రపరచనప్పుడు అది మొటిమలు ఏర్పడటానికి కారణం అవుతాయి.

స్కాల్ప్ మొటిమలను నివారించడానికి ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి: తలలో చర్మ రంధ్రాలలో మురికి పేరుకుపోకుండా చేయడంలో శిరోజాల పరిశుభ్రత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీ జుట్టు జిడ్డుగా లేదా చెమట ఎక్కువగా ఉన్నప్పుడు, మీరు షాంపూ ఉపయోగించి మీ తలను శుభ్రపరచాలి. నాన్-ఆల్కలైన్ మూలికలతో తయారు చేసిన జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించడం మంచిది. హెయిర్ జెల్, హెయిర్ స్ప్రే మొదలైన వాటిని తరచుగా వాడటం మానుకోండి. విటమిన్ ఎ, డి, ఇ తదితరాలు సమృద్ధిగా ఉండే శుభ్రమైన ఆహారాన్తితీసుకోవాలి. జుట్టును శుభ్రంగా ఉంచుకోవడం జుట్టు ఆరోగ్యానికి చాలా ముఖ్యం కానీ తరచుగా తలస్నానం చేయడం కూడా కొన్నిసార్లు తలపై మొటిమలకు దారి తీస్తుంది. అటువంటి సందర్భాలలో, సరైన పరిష్కారం కోసం చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించడం మంచిది.

రోజూ పరగడుపున ఇవి తీసుకుంటే..జీవితంలో ఏ రోగమూ దరిచేరదు

శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఆరోగ్యకరమైన తిండి అవసరం. హెల్తీ ఫుడ్ తినడం వల్ల ఇమ్యూనిటీ పటిష్టమై..దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండగలం. అందుకే ఎప్పుడూ ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. రోజూ లేచిన వెంటనే ఏం తినాలి, ఏం తినకూడదనే వివరాలు పూర్తిగా తెలుసుకోవడం అవసరం.

చాలామంది ఉదయం లేచినవెంటనే ముందూ వెనుకా ఆలోచించకుండా వివిధ రకాల పదార్థాలు తింటుంటారు. వీటి ప్రభావం నేరుగా ఆరోగ్యంపై చూపిస్తుంది. ఇంకొంతమందైతే ఉదయం లేచిన తరువాత చాలా సేపటి వరకూ పరగడుపునే ఉంటారు. దీని వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయి. అందుకే ఉదయం లేచిన వెంటనే కొన్ని పదార్థాలను తప్పకుండా తినాల్సి ఉంటుంది.

కిస్మిస్: కిస్మిస్ శరీరానికి చాలా ఆరోగ్యకరమైంది. ఇందులో పెద్దమొత్తంలో ఐరన్, ప్రొటీన్, ఫైబర్ వంటివి ఉంటాయి. ఇవి రోజూ తీసుకోవడం వల్ల శరీరం బలహీనత దూరమౌతుంది. దాంతోపాటు హిమోగ్లోబిన్ పెరుగుతుంది. అటు పరగడుపున కిస్మిస్ తినడం వల్ల ఇమ్యూనిటీ పటిష్టమౌతుంది. అందుకే ప్రతిరోజూ రాత్రి వేళ 6 కిస్మిస్ గింజల్ని నీళ్లలో నాన బెట్టి.. ఉదయం పరగడుపున నీళ్లతో సహా తినాలి.

బాదం: బాదం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. బాదంలో పోషక పదార్థాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇందులో పెద్దమొత్తంలో ప్రొటీన్లు, ఫైబర్ వంటి పోషకాలుంటాయి. వీటిని



రోజూ ఉదయం పరగడుపున తీసుకుంటే..మెమరీ పవర్ పెరుగుతుంది. బరువు తగ్గించేందుకు సైతం దోహదపడుతుంది.

ఎండు ఖర్జూరం: ఎండు ఖర్జూరంలో పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ఉపయోగకరం. రాత్రి వేళ నీళ్లలో నానబెట్టి ఉదయం తినడం వల్ల శరీరానికి కావల్సినంత ఐరన్ లభిస్తుంది. అదే సమయంలో జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. దాంతోపాటు బరువు తగ్గించేందుకు సైతం ఉపయోగపడుతుంది.

12-13 తేదీల్లో ప్రత్యేక ఆయుర్వేద శిబిరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్టు కేరళ ఆయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినుస్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ నాయర్ రెండు రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. హైపర్ టెన్షన్ (అందోళన) , ఆర్థరైటిస్ (కీళ్ళ వ్యాధులు), నడుం నొప్పి, స్పాండిలైటిస్, మానసిక వత్తిడి, నిద్రలేమి, రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మురళి నగర్ శ్రీదేవి పార్క్, సమీపంలో గల తమ కేంద్రంలో డాక్టర్ ను సంప్రదించాలనుకే వారు అపాయింట్మెంట్ కొరకు 9030568264 నెంబర్ సంప్రదించవచ్చునన్నారు.

జగన్ ఇచ్చిన హామీల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పాదయాత్రలో జగన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఎక్కడ అమలు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 45 సంవత్సరాలు పూర్తయిన ఎస్సీ బీసీ ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తామని చెప్పి దాటవేశారని, రెండేళ్లలో పూర్తి చేస్తామని కడప ఉక్కు ఫ్యాక్టరీ గడప దాటలేదని, కేంద్రంతో సంబంధం లేకుండా రైతు భరోసా 12500 ఇస్తామన్న చెప్పిన జగన్ రెడ్డి ఎక్కడ అమలు చేస్తున్నారని వెంకటరావు ప్రశ్నించారు. పారిశ్రామిక శాఖ ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ నాణ్యమైన సన్న బియ్యం సంపిణీ చేస్తామని చెప్పి మ రుడమ తిప్పేసారని, అడిగిన వారిపై ఎదురుదాడి చేస్తున్నారని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు వారంలో రద్దు చేస్తామన్నా సిపిఎస్ హామీ నాలుగు సంవత్సరాలు కావస్తున్న ముందుకు కదల లేదని కమిటీలతో కాలయాపన చేసి ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని వెంకటరావు మండిపడ్డారు. కుటుంబంలో చెప్పిన హామీ ఏమైందని, ప్రతి రైతుకు వారి ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉన్న అందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి తల్లిదండ్రులను మోసం చేసిన జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులందరును పర్మనెంట్ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని, పేదలకు ఒక రూపాయికే ఇల్లు కట్టిస్తామని 25 లక్షల ఇల్లు ఎక్కడ ఉన్నాయని, ఎక్కడ నిర్మించారో చెప్పాలని వెంకటరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరుగులు పట్టిస్తామని పోలవరం, అమరావతి నిర్మాణాలు ముందుకు సాగలేదని, ఇక నిరుద్యోగ సమస్య నిర్మూలలానికి ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పిన హామీ ఏమైందని, ప్రతి రైతుకు వారి ఎక్కడ మంజూరు చేశారో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధరకు ధరలు స్థిరీకరణ నిధులు 3000 కోట్లు కేటాయిస్తామని నిధి ఎప్పుడు విడుదల చేశారో చెప్పాలని, అలాగే పాలు పోసే రైతులకు 4 రూమ్నూయలు అదనంగా చెల్లిస్తామని ఎక్కడ ఇచ్చారో మీ హామీ ఎప్పుడు అమలు చేశారో చెప్పాలని, కెసిఆర్ తో కలిసిప్రత్యేక హోదా కేంద్రం మెడలు వంచి తీసుకు వస్తామన్న హోదా ఎక్కడని వెంకటరావు ప్రశ్నించారు. మీరిచ్చిన హామీలను కొన్నింటిని ప్రశ్నించామని వాటికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని లేదా శ్వేత పత్రం విడుదల చేయాలని వెంకటరావు డిమాండ్ చేశారు.

తేగడ కేజిబివి స్కూల్ ను సందర్శించిన ఎపీఎస్సీపీసీఆర్ సభ్యురాలు ఆదిలక్ష్మి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలం లోని తేగడ కెజిబివి స్కూల్ ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ బుధవారం సందర్శించారు,విద్యార్థినులతో ఆమె ముచ్చటించారు,ఈ సందర్శంగా అక్కడి విద్యార్థులు సిబ్బంది అవినాభావ సంబంధంతో నే చక్కని విద్యా ప్రమాణాలు సాంతం చేసుకుంటారని అన్నారు,వసతి సౌకర్యాలు,మంచి నీరు,మరుగు దొడ్డు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహార పదార్థాలు అందుతున్నదీ లేనిది ఆడిగి తెలుసుకున్నారు.

బాలల హక్కుల పరిరక్షణలో అందరి సహకారంతో వివిధ అవగాహనా కార్యక్రమాలను అన్ని పాఠశాలలు,సామాజిక స్పృహ కల్గిన అన్ని వ్యవస్థలతో కలసి పనిచేసేలా రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలను జాగృత పరుస్తున్నట్టు చెప్పారు.

ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖాధికారులు,ఐ.సి డి.ఎస్. అధికారులు, కె.జి.బి.వి.స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పరచాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. గుండాలు దగ్గర గల సచివాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లలు గా భావించి వారిలో జిజ్ఞాసను కలిగించడం, ప్రజ్ఞను వెలికి తీయాలన్నారు. సబ్బవరం మండలం నంగినారుపాడు గ్రామంలోని పాఠశాల స్కూల్ అసిస్టెంట్లు స్వీయ మూల్యాంకనం (సెల్ఫ్ ఎవల్యూషన్) లో తయారు చేసిన "లెర్నింగ్ ఫర్ ఫ్యూచర్" 6,7, 8 తరగతి లకు ఎల్ఐపి ప్రోగ్రాం లను గూర్చి అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు లో నిర్మించే పాఠశాల గదులు, స్టోర్స్, కిచెన్, ప్రాంగణం పరిశుభ్రంగా ఉండాలని పాఠశాలల్లో ప్రతిరోజు 'లెర్న్ ఎ వర్డ్' గురించి చెప్పాలన్నారు. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ట్యాబులను విద్యార్థులందరూ వాడేలా వారికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను కూడా తెలియజేయాలన్నారు. జగనన్న కానుక కింద ఇచ్చే బ్యాగులు పుస్తకాలు అందించిన వివరాలను, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. లింగేశ్వర రెడ్డి డిప్యూటీ ఈవో ఎన్. ప్రేమ్ కుమార్, ఏ.డి. ఏ.రవి బాబు మండల విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జనసైనికులకు ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గం క్రియాశీలక జనసైనికులకు ఇన్సూరెన్సు చెక్కులు పంపిణీ లో భాగంగా బుధవారం అనకాపల్లి మండలం బవులవాడ గ్రామం దర్జీ కాలనీ లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జనసైనికుడు సేనాపతి రమేష్ నివాసానికి వెళ్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు పవన్ కళ్యాణ్ పంపించిన 50వేలు రూపాయలు చెక్కు అందించారు.అనంతరం మాటూరు గ్రామంలో ఇటీవల ప్రమాదంలో గాయపడిన బొండా లక్ష్మి నివాసానికి వెళ్లి పవన్ కళ్యాణ్ పంపించిన 31వేలు రూపాయల చెక్కును అందించారు. రాబోయే మూడో విడత సభ్యత్వం నమోదు లో గ్రామాల్లో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు

ఎంపీఆర్ తీర్థ యాత్ర బస్సులు పునః ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నిరుపేద ప్రజానీకం కోసం ఎంపీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా నడిచిన తీర్థ యాత్ర బస్సుల సేవలు గురువారం పునఃప్రారంభం అయ్యాయి.

స్థానిక నర్సింగరావుపేట, ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు సతీమణి సూర్యకుమారిచేతుల మీదుగా ప్రారంభం అయ్యాయి. గోపూజ కార్యక్రమం అనంతరం , బస్సులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ముత్యాల సతీష్, రాజేష్, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

నారాయణపురం గ్రామ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గ్రామ సచివాలయం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమక్షంలో గ్రామంలో ప్రజల మధ్య సమీక్షా సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే అలజంగి జోగారావు చర్చించారు.సమీక్షా సమావేశంలో ప్రజల వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామ సమస్యలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే గ్రామం వాలంటీర్లు వారిగా ఆయా కుటుంబాల పరిధిలో గల ప్రతీ సమస్యలను గుర్తించి రెండు రోజుల్లోగా నివేదించాలని ఆదేశం గ్రామంలో అర్హత కలిగి ఇంకా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందలేని వారు ఉంటే వారందరినీ గుర్తించి వారందరి జాబితా సచివాలయం ఉద్యోగుల ద్వారా పై స్థాయి అధికారుల దృష్టిలో పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే ఆదేశించారు.గ్రామంలో గల వాలంటీర్లు, సచివాలయం ఉద్యోగులు ద్వారా ప్రజలకు అందచేసే సేవల్లో ఏటువంటి లోటు పాట్లు, సమన్వయ లోపం ఉంటే వాటిని గుర్తించి ప్రజలకు మరింత మేలు చేసేందుకు, ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు నూతనంగా నియామకం కాబడిన గృహ సారథులు అంతా కలిసి ముఖ్య బాధ్యతలు నిర్వర్తించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.అలానే గ్రామంలో గల ప్రజా సమస్యలు పరిష్కారంలో బాగంగా సంక్షేమ పథకాలు ఇల్లు, మంచినీళ్లు, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలలో ఏ ఒక్కటి అయినా అర్హులకు అందక పోతే తప్పకుండా వాటిని గుర్తించి బాధితులు అందరికీ వారికి ఉన్న అర్హత మేరకు పరిష్కరించి అందజేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామం పరిధిలో గల అన్ని వీధుల్లో మౌలిక సదుపాయాలు కల్పనలో బాగంగా ఎక్కడ ఏ అవసరం అయినా సరే వాటిని గుర్తించి తప్పక అభివృద్ధి చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మండల జెడ్పీటీసీ అలజంగి రవి కుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, మండల పార్టీ అధ్యక్షులు పి మురళీకృష్ణ, గ్రామ ఎంపీటీసీ సభ్యులు అలజంగి రాజ్ మోహన్, సర్పంచ్ మండల సుమలత, ఎక్స్ జెడ్పీటీసీ మండల రాధ, ఎక్స్ సర్పంచ్ మండల ప్రసాద్ రావు, ఎక్స్ ఎంపీటీసీ మజ్జి శ్రీరామ్ మూర్తి, స్థానిక పెద్దలు, సచివాలయం ఉద్యోగులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అదిప్

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం రావాడ పంచాయతీ పరిధి బొట్టవానిపాలెం గ్రామ ఆరాధ్య దైవం శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారిని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ గురువారం దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వర రావు , బుస అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కా రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, ఏపిసిఎస్ చైర్మన్ బురద రాజు , మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, మాజీ ఎంపీటీసీ కావాలి రాజు వార్డు మెంబర్లు భక్తులు దర్శనం చేసుకున్నారు.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఎన్నికకు షెడ్యూలు ప్రకటన

విజయనగరం: రాష్ట్ర శాసనమండలిలో ఈ ఏడాది మార్చి 29వ తేదీతో ఖాళీ అవుతున్న మూడు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించింది జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీమతి ఏ సూర్యకుమారి వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీ పి.వి.ఎన్.మాధవ్ పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగుస్తున్న కారణంగా ఎన్నికల సంఘం ఈ ఖాళీ భర్తీ కోసం ఎన్నిక నిర్వహించేందుకు గురువారం షెడ్యూలు విడుదల చేసినట్టు పేర్కొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 16న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుంది, నామినేషన్ల దాఖలుకు 23వ తేదీ చివరిరోజుగా నిర్ణయించారని, 24న నామినేషన్ల పరిశీలన, 27న నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీగా నిర్ణయించడం జరిగిందన్నారు. మార్చి 13న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి 16న ఓట్ల లెక్కింపు వుంటుందని పేర్కొన్నారు.

ఎన్నికల షెడ్యూలు ప్రకటించినందున ఫిబ్రవరి 9వ తేదీ నుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాల్సి వుంటుందన్నారు. కోవిడ్ నియంత్రణ చర్యలు పాటిస్తూ ఎన్నికలు నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఏయూకు రూ 2 లక్షలు విరాళం అందించిన ఎస్‌జిఐ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వ విద్యాలయం నిర్వహించిన సౌత్ ఇండియా విశ్వవిద్యాలయాలు ఉపకులపతుల సమావేశానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంధ్రవిశ్వవిద్యాలయం (సౌత్ క్యాంపస్) బ్రాంచ్ రూ 2లక్షలు విరాళంగా అందించింది. సమావేశ నిర్వహణకు సహకారం అందిస్తామని గతంలోనే తెలియజేసిన బ్యాంక్ అధికారులు, చెప్పిన విధంగా రూ 2 లక్షలు విరాళాన్ని అందించారు. ఏయూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌కు ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ జంధ్యాల అపర్ణ రూ 2 లక్షల చెక్‌ను అందజేసారు. అనంతరం చెక్‌ను ఆచార్య కృష్ణమోహన్, రిజిస్ట్రార్ కార్యాలయానికి అందజేశారు.

ఏపీలోని స్కూళ్ళలో 6500 పర్యావరణ క్లబ్బులు

న్యూఢిల్లీ: నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్జీసీ) కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజనకు ముందున్న 13 జిల్లాల్లో జిల్లాకు 500 చొప్పున వివిధ పాఠశాలల్లో 6500 పర్యావరణ (ఎకో) క్లబ్బులు ఏర్పాటు చేసినట్లు కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన మంత్రి ప్రశ్నకు రాతపూర్వకంగా జవాబిస్తూ సెంట్రల్ సెక్టార్ స్కీం ఈఈఏటీ (ఎన్విరాన్మెంట్, ఎడ్యుకేషన్, అవేర్నెస్ ట్రైనింగ్) కింద స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు పర్యావరణ సంబంధిత అంశాలు బోధించేందుకు, వాటిపై అవగాహనను విస్తృత పరిచేందుకు దేశవ్యాప్తంగా 2001 నుంచి 2022 వరకు ఒక లక్ష పర్యావరణ క్లబ్బులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పర్యావరణంపై అవగాహన కల్పించడంతోపాటు పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలైన మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ దినోత్సవాలు నిర్వహించడం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై కెపాసిటీ బిల్డింగ్ వంటి వాటిలో విద్యార్థుల భాగస్వామ్యం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద ఒక్కో క్లబ్‌కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిందని అన్నారు. ఈఈఏటీ స్కీంను 2022-23లో ఈఈఏటీ (ఎన్విరాన్మెంట్, ఎడ్యుకేషన్, ప్రోగ్రాం) పేరుతో పునరుద్ధరించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈఈఏటీ కింద ఇప్పటికే ఏర్పాటు చేసిన ఎకో క్లబ్ లతో పాటు యూత్ క్లబ్బులు, వివిధ ప్రభుత్వ స్కీంల కింద ఏర్పాటు చేసిన క్లబ్బులు, యూనిట్లు, గ్రూపుల సభ్యులకు పర్యావరణ అంశాలపై అవగాహన కల్పించడం, పర్యావరణం పై వర్క్ షాప్ లు, ఎగ్జిబిషన్ లు, అవగాహన సదస్సులు, కాంపిటీషన్లు నిర్వహించడం, నేచర్ క్యాంపులు, వేసవి క్యాంపులు వంటి కార్యక్రమాలు నిర్వహించి స్థిరమైన జీవన విధానాన్ని అలవర్చడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

నవోదయ దరఖాస్తుకు గడువు పొడిగింపు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువును ఫిబ్రవరి 15 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.డి.వి.రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తమ పాఠశాల పిల్లలను ప్రోత్సాహించి నవోదయ పరీక్షలకు దరఖాస్తు చేసుకొనే విధంగా చూడాలని ఆయన ఆదేశించారు.

55వ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణపై కమిషనర్ ఆగ్రహం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా చేయడం లేదని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్, 55వ వార్డు పరిధిలోని ధర్మానగర్, గాంధీనగర్, దుర్గానగర్, తదితర ప్రాంతాలలో ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె కె రాజు, వార్డు కార్పొరేటర్ కె వెంకట నాగ శశికళతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వ్యర్థాలు ఎక్కడబడితే అక్కడ దర్శనమిస్తున్నాయని, వాటిని వెంటనే శుభ్రపరచాలని, శానిటరీ ఇన్స్పెక్టరు ని ఆదేశించారు. నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు పిన్ పాయింట్ వారీగా ఉండాలని, ఎవరికి నిర్దేశించిన పని వారిచే సక్రమంగా చేయించాలని, పారిశుధ్య నిర్వహణలో రాజపడే ప్రసక్తే లేదని, రోడ్లు, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 24x7 మంచి నీటి కొరకు తీసిన గోతులను వెంటనే పూడ్చాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ధర్మానగర్, గాంధీనగర్లలో రాకపోకలకు రైల్వే వారి స్థలం ఉన్నందున వారితో మాట్లాడి శాశ్వత రహదారులు ఏర్పాటు చేయాలని, గాంధీనగర్ లో కాలువలు సరిగా లేవని వాటిని నిర్మించాలని సమన్వయకర్త కె కె రాజు కమిషనర్ దృష్టికి తీసుకురాగా రహదారి కొరకు రైల్వే శాఖ వారితో మాట్లాడుతామని కాలువల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ధర్మానగరంను, స్లం డెవలప్మెంట్ స్కీమ్ కింద చేర్చి మోడల్ స్లం గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.వినీలాక్షి, జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ, కార్య నిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాస్, వెంకటరావు, ఎ.ఎం.ఓ.హెచ్ డాక్టర్ రాజేష్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీర్లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలి!

పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సినిమా హాల్ జంక్షన్ వద్ద గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎర్రసిసి లో కాంట్రాక్ట్ కార్మికులు 2000 మంది ఫార్మాసిటీలో 30 వేల మంది చిన్న తరహా పరిశ్రమల్లో 2000 మంది కార్మికులు పనిచేస్తున్నారని ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులు విశాఖపట్నం ఆసుపత్రికి వైద్యం చేయించుకోవడానికి వెళ్లలేక ప్రైవేట్ ఆస్పత్రులకు వైద్యానికి వెళ్ళవలసిన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .మరోవైపు ఫార్మాసిటీలో కాలిన కార్మికులను విశాఖపట్నం తరలించే లోపు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయంది దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని అన్నారు. గతంలో ఎంపీ డాక్టర్ బి.వి. సత్యవతి పెందుర్తిఎమ్మెల్యే పరవాడలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మిస్తామని కార్మికుల కష్టాలు తీరుస్తామని అనేక వాగ్దానాలు చేసి నేటికీ ఆసుపత్రి నిర్మించకపోవడం విచారకరమన్నారు.

వేలాదిమందితో ఈఎస్ఐ డబ్బులు కట్టించుకుంటున్న ఈఎస్ఐ కార్పొరేషన్ నుండి ఆసుపత్రి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై ఉద్యమిస్తామని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కన్నూరు.నాయుడు, దోకల జగన్, వి బాబు నాయుడు పి శ్రీను ,ఎం అప్పారావు ,ఎస్. చిన్నారావు ,తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించే విదంగా టిడ్కో హౌసింగ్ టౌన్ షిప్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పర్యావరణం పరిరక్షించే కార్యక్రమంలో భాగముగా టిడ్కో హౌసింగ్ టౌన్ షిప్ లలో పూర్తిస్థాయి సివరెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ నిర్మాణం, నిర్వహణలో మెలుకువలపై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నామని ఏ.పి.టిడ్కో ఛైర్మన్ . జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగముగా నేడు హైదరాబాద్ అంబర్ పేట లో ఉన్నటువంటి 339 యం యల్ డి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనితీరును అధ్యయనం చేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో వివిధ కార్పొరేషన్లు,మునిసిపాలిటి, నగర పంచాయతీ లలో అమలు అవుతున్న భూగర్భ డ్రైనేజి నుండి వచ్చే మురుగు నీటిని శుద్ధిచేసే ఎస్ బి ఆర్ /ఎస్ బి టి పద్ధతులు టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ లోకేషన్స్ లో నిర్మాణం చేపట్టనటువంటి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, వాటర్ ప్యూరిఫికేషన్ తదితర అంశాలపై అవలంబిస్తున్నటువంటి పద్ధతుల పైన సాధ్యాసాధ్యాలపై అక్కడి అధికారులతో చర్చించడం జరిగింది. మురుగు నీటి పరీక్షా కేంద్రాన్ని అన్ని యూనిట్లను పరిశీలించడం జరిగింది.పై ఈ కార్యక్రమంలో 339 యం యల్ డి ప్రాజెక్ట్ నిర్వహణలో స్లడ్జ నుండి వెలువడే వ్యర్థాలతో ఎరువులు తయారు చేసే విధానము, మురుగు నీరు ద్వారా విద్యుత్ ఉత్పత్తి వంట గ్యాస్ చేసే విధానమును దుర్గంధ భరితమైన వాసన వెదజల్లే అవకాశం రాకుండా అనుసరిస్తున్నటువంటి పద్ధతులు మెలుకువలు గురించి అక్కడి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.అదే విధముగా ప్రీ-ట్రీటమెంట్ తర్వాత మురుగునీరు ట్రీట్మెంట్ ప్లాంట్ లో శుద్ధి చేసిన నీటిని తిరిగి పంటలకు లేదా పరిశ్రమలు లో వాడుకొనేవిధంగా ఎరువు అది తోటపని వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన పదార్థాలను కంపోజ్ చేయడానికి నేలలపై నిక్షిప్తం చేస్తున్న పద్ధతులు గురుంచి విపులముగా చర్చించడం జరిగింది.ప్రస్తుత అవసరాలు పర్యావరణ పరిరక్షణ దిశగా టిడ్కో గృహాలు నిర్మితం అవుతున్న అన్ని పట్టణాలు అన్నింటిలో భూగర్భ డ్రైనేజి ని చేస్తూ తిరిగి ఆ నీటిని వినియోగించుకొనే విధంగా ప్రస్తుత ప్రాజెక్ట్ లకు అన్వయించే విధానమును తయారు చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకుంటూ టిడ్కో గృహ సముదాయాలలో ఆరోగ్యకరమైన వాతావరణం అందిచుటకు అవకాశాలను, మెలుకువలను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో బోర్డు ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు రాంకీ సంస్థ , ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

ఫైలేరియాను తరిమి కొట్టాలి

ఈ నెల 10 నుండి 12 వరకు ఉద్యమంలా కార్యక్రమం

విజయనగరం: మళ్లీ డ్రగ్ మందులను వినియోగించి ఫైలేరియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. ఈ నెల 10 నుండి 12 వరకు మూడు రోజుల పాటు జిల్లా అంతటా డి.ఈ.సి , అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఇంట వద్దనే ఉండి మాత్రలు మింగించాలని స్పష్టం చేసారు. గురువారం కలెక్టర్ టీమ్స్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ ఈ మాత్రల పంపిణీ పై పలు సూచనలు చేసారు. 9వ తేదీ రాత్రికి మెటీరియల్ అంతా ఏ.ఎన్.ఎం లకు చేరాలని అన్నారు. లంచ్ టైం లో భోజనం తర్వత పిల్లలందరికీ ఒకే సారి మాత్రలు వేయించాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్, ఎస్.టి వెల్ఫేర్, గురుకుల వసతి గృహాలలో , పాఠశాలలలో అంగన్వాడీ కేంద్రాల్లో ఉద్యమం లా పంపిణీ జరగాలన్నారు. అబ్బేంటీ లకు ఇంటికే వెళ్లి మాత్రలు వేయించాలన్నారు. డ్రాప్ అవుట్ విద్యార్థులకు వాలంటీర్ల ద్వారా పంపిణీ జరిగేల చూడాలన్నారు. జిల్లా విద్య శాఖాధికారి అన్ని పాఠశాలలకు వెంటనే సర్కులర్ జారీ చేయాలన్నారు. నగరాల్లో మున్సిపల్ కమీషనర్లు కీలక పాత్ర వహించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొనేలా చూడాలన్నారు. డి.ఎం.హెచ్.ఓ, డి.సి.హెచ్.స్ అన్ని ఆసుపత్రులలో ఈ కార్యక్రమం జరిగేల చూడాలన్నారు. మొదటి రోజే 99 శాతం పూర్తి కావాలని, మిగిలిన రండు రోజులు మాపింగ్ కార్యక్రమం చేయాలనీ సూచించారు. పంచాయతి కార్యదర్శులకు, సర్పంచు లకు జిల్లా పంచాయతి అధికారి సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో అన్ని చోట్ల మాత్రలు మింగించచే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

మాత్రలు ఎవరు వేసుకోరాదు :

2 సంవత్సరముల లోపు వారు, గర్భిణీ స్త్రీలు, తీవ్రమైన అనారోగ్యానికి గురైన వారు వేసుకోరాదు.

ఖాళీ కడుపున మాత్రలు తీసుకోరాదు.

డోసేజ్ :

2 నుండి 5 సంవత్సరముల వారికీ ఒక్కో కత్ర చొప్పున.

6 నుండి 14 సంవత్సరముల వారికీ డి.ఈ.సి 2 మాత్రలు , అల్బెండజోల్ 1 మాత్ర.

15 సం. లు ఆ పైన వారికీ డి.ఈ.సి 3 మాత్రలు, అల్బెండజోల్ 1 మాత్ర వేసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా మలేరియా అధికారి తులసి , జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డా. అశోక్ కుమార్, డి.ఎం.హెచ్ ఓ డా. రమణ కుమారి, ఐ.సి.డి.ఎస్. పి.డి శాంత కుమారి, సోషల్ వెల్ఫేర్ డి డి రత్నం, డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి , మున్సిపల్ కమీషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఓబీసీల కుల జనగణన డిమాండ్ ను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్తా

న్యూఢిల్లీ (ఏపీ భవన్): దేశంలో ఓబిసి వర్గాల ఆకాంక్ష అయిన ఓబీసీ కుల జనగణన డిమాండ్ ను ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్తానని కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రి రాందాస్ అధావాలే హామీ ఇచ్చారు. శుక్రవారం ఏపీ భవన్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీ రాందాస్ అధావాలే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి ఓబిసి బిసి వర్గాలు ప్రజలు కోరుకుంటున్నా పలు న్యాయ సమ్మతమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే భావజాలంతో ఆర్పీఐ పార్టీ ఎస్సి ఎస్టీ ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా పని చేస్తున్నదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీ లు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్న విషయం తనకు తెలుసునని చట్టసభల్లో ఓబిసి రిజర్వేషన్లు కల్పన తాను కృషి చేస్తానని అధావాలే పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సి ఎస్టీ ఓబీసీ విద్యార్థులు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు అవకాశం కల్పించిందని దాన్ని సద్వినియోగం చేసేలా బీసీ సంఘాలు కృషి చేయాలన్నారు. దేశంలో చేతివృత్తులు ఓబీసీలకు చెందినటువంటి కుల వృత్తుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిచ్చేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల దక్షిణాది రాష్ట్రాలు ప్రతినిధులు బీసీ జనగణన చేయాలని పెద్ద ఎత్తున నినదించటంతో ఆయన భావోద్వేగానికి గురై జనగణన అంశం తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుని కేంద్రంతో పోరాడతానని అదావాలే హామీ ఇచ్చారు. సభాధ్యక్షులు కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం అధ్యక్షురాలు బెల్లం మాధవి ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు పిల్ల నివాస్, కే యుగంధర్, ఎం జ్యోతి, అడ్వకేట్ ముద్దాడ భవాని, గణేష్ జెట్టి ,మల్లికార్జునరావు, కాకుమాను నరేంద్ర బాబు, %బీ%. అశోక్ కుమార్, దాను, వి నాని, బి అజయ్ యాదవ్, శరత్ సాయి ,పిల్ల దినేష్ కృష్ణ, విద్యుత్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం వెంకన్న గౌడ్,అన్గిరేకుల వర ప్రసాద్, గుజ్జ కృష్ణ , రెండు తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమైనటువంటి జిల్లా అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ బీసీ సంక్షేమ సంఘం నేతలు తదితరులు ప్రసంగించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488